**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 14-03-2025 | సంపుటి : 11 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# విద్యుత్ వాడకమే అభివృద్ధి సూచిక

**విద్యుత్ సంస్కరణలతో గాడిలో పెట్టా**
**ప్రపంచబ్యాంక్ జీతగాడని ఎదదేవా చేసారు**
**అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా**
**సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక**
**విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు**

అమరావతి,మార్చి13 : ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్ళుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు.గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ ఆప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు.



దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యుసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

# పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై మండలిలో ఆసక్తికర చర్చ



అమరావతి, మార్చి 13: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. మండలిలో ప్రశ్నోత్తరా సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. వివిధ కారణాలతో పెన్షన్లను తొలగించారని, దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని వైసీపీ సభ్యులు తెలిపారు. వైసీపీ హాయంల 13 లక్షల వరకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ( ధీటైన సమాధానం ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అంటూ మంత్రి గుర్తు చేశారు.రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళెవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ.. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్ళలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు.

# ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అక్రమాలపై విచారణ..




అమరావతి: ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జీఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు (భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు.మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. నివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# సభలో పట్టాదారు పాసు పుస్తకం సవరణ బిల్లు..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసన సభ 11వ రోజు బడ్జెట్ సమావేశాలు గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. అలాగే శాసన మండలి పదవ రోజు సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతాయి. ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలు కొనసాగుతాయి. ఆయా శాఖల బడ్జెట్ పద్దులపై ఉభయ సభల్లో చర్చ జరిగి ఆమోదం పొందనున్నాయి. 2024 ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల పట్టాదారు పాసు పుస్తకము సవరణ బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సభలో ప్రవేశ పెట్టనున్నారు.శాసన సభలో టిడ్కో ఇళ్ళ లబ్ధిదారుల మార్పు... రాష్ట్రంలో వలసలు... బిల్లుల చెల్లింపులో అక్రమాలు .. ఆంధ్ర విశ్వ విద్యాలయాలయంలో అక్రమాలు.. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు తదితర అంశాలపై ప్రశ్నోత్తరాలు కొనసాగుతాయి. అలాగే ఇంధన రంగంపై శాసన సభలో లఘు చర్చ జరగనుంది.శాసన మండలిలో సామాజిక భద్రత ఫించన్లు.. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు.. పర్మిట్ రూములకు అనుమతి .. పీడీఎఫ్ బియ్యం అక్రమ అమ్మకం.. జగనన్న కాలనీల్లో అక్రమాలు.. నూతన పర్యాటక విధానం తదితర అంశాలపై ప్రశ్నోత్తరాలు కొనసాగుతాయి. 2019-2024 మధ్య జరిగిన కుంభకోణాలపై శాసన మండలిలో లఘు చర్చ జరగనుంది.కాగా ఈ ఏడాది జూన్ నాటికి రాష్ట్రంలో 3 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేసి, ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. 'కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 1.25 లక్షల గృహాలు పూర్తి చేయగా, 7.25లక్షల ఇళ్లను 2026 మార్చికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో 5లక్షల ఇళ్లను వచ్చే జూన్‌లోగా పూర్తి చేస్తాం. మిగిలినవి వచ్చే ఏడాది మార్చికి పూర్తి చేస్తాం' అని తెలిపారు. 5,98,710 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. దీనివల్ల రూ.3,219.75కోట్ల భారం పడుతుందని మంత్రి వివరించారు.




# నేడు జనసేన విజయకేతన సభ

**భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు**
**దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల**



కాకినాడ,మార్చి13: జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడలోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు.ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటిమెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం.




# సంపాదకీయం

శుక్రవారం 14-03-2025

## మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లూ పడుతుంది. చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది. చైనా–భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు. అందుకే, డ్రాగన్–ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్–చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు. ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా–భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు. అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా–భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది. ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్–చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది. తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది. చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి–సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా–చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారీఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. వస్తువులపై అమెరికా విధించే సుంకాలు వల్ల ధరలు పెరిగి, డిమాండ్ తగ్గడానికి దారితీయవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి, ఈ పరిస్థితుల్లో చైనాకు మరో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ సహకారాన్ని డ్రాగన్ కంట్రీ కోరకుంటుంది.

## ఆర్టిఫిషియల్ హార్ట్ తో 100 రోజులు

న్యూఢిల్లీ, మార్చి 13, వైద్య చరిత్రలో మరో అద్భుతం చోటు చేసుకుంది. కృత్రిమ గుండెతో ఓ వ్యక్తి ఏకంగా వంద రోజులు జీవించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. గుండె దాత కోసం ఎదురు చూస్తున్న ఆస్ట్రేలియాకి చెందిన 40 ఏళ్ల రోగికి వైద్యులు కృత్రిమ టైటానియం గుండెను అమర్చారు. అయితే అతడు 100 రోజులు జీవించాడు. ఈ సాంకేతికతతో ఇప్పటివరకు ఎక్కువ కాలం జీవించిన వ్యక్తి అతడే. గత ఏడాది నవంబర్‌లో సిడ్నీలోని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్‌లో సదరు రోగికి కృత్రిమ టైటానియం గుండెను వైద్యులు ఇంప్లాంట్ చేశారు. అయితే ఈ నెల ప్రారంభంలో గుండె దాత దొరకడంతో అప్పటి వరకు ఆ రోగి కృత్రిమ గుండెతో బతికేలా వైద్యులు చికిత్స అందించారు. తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతున్న ఆ వ్యక్తి ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడని సెయింట్ విన్సెంట్ హాస్పిటల్, మోనాష్ విశ్వవిద్యాలయం, ఈ పరికరం వెనుక ఉన్న యుఎస్–ఆస్ట్రేలియన్ కంపెనీ బివాకర్ మీడియాకు తెలిపారు. గుండె వైఫల్యంతో బాధపడుతున్న వ్యక్తులకు కృత్రిమ హృదయం దీర్ఘకాలిక ఎంపికను అందించగలదనే సంకేతంగా ఈ పరికరం అతని ప్రాణం ఇంత కాలం నిలబెట్టగలిగింది. అయితే ఈ పరికరం ఇంకా ట్రయల్ దశలో ఉంది. సాధారణ ఉపయోగం కోసం ఇంకా ఆమోదించబడలేదని వైద్యులు తెలిపారు. ఃతిఎంఅూఖీ (ఆర్టిఫిషియల్ గుండె) వ్యవస్థాపకుడు, ఆస్ట్రేలియన్ బయో ఇంజనీర్ డేనియల్ టిమ్స్.. తన తండ్రి గుండె జబ్బుతో మరణించిన తర్వాత ఈ పరికరాన్ని కనిపెట్టాడు. తాజాగా ఓ రోగి దీని ఆధారంగా 100 రోజులు బ్రతకం చూసి దశాబ్దాల తన కృషి ఫలించడం చూడటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. మా ఆర్టిఫిషియల్ హార్ట్ పై నమ్మకం ఉంచినందుకు రోగికి, అతని కుటుంబానికి ఃతిఎంఅూఖీ బృందం కృతజ్ఞతలు తెలుపుతోందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. వారి ధైర్యం లెక్కలేనన్ని రోగుల ఈ ప్రాణాలను రక్షించే సాంకేతికతను పొందడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు ఆర్టిఫిషియల్ గుండె అనేది టోటల్ ఆర్టిఫిషియల్ హార్ట్. ఇందులో ఒకే కదిలే భాగం ఉంటుంది. ఇది అయస్కాంతాల ద్వారా ఉంచబడే లెవిటేటెడ్ రోటర్. దీని పేరు మాదిరిగి ఇది టైటానియంతో నిర్మించబడింది. ఇది శరీరానికి, ఊపిరితిత్తులకు రక్తాన్ని పంప్ చేస్తుంది. గుండె రెండు జఠరికల పనిని ఇది చేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 18 మిలియన్ల మంది హృదయ సంబంధ వ్యాధులతో మరణిస్తున్నారు. దాతల కోసం వెయిటింగ్ లిస్టులో కొట్టుమిట్టాడుతున్న ఎక్కువ మందిని కాపాడటానికి ఈ పరికరాన్ని ఉపయోగించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు. అమెరికా ఆరోగ్య శాఖ ప్రకారం 2024 లో దాదాపు 3,500 మందికి గుండె మార్పిడి జరిగింది. అదే సంవత్సరం దాదాపు 4,400 మంది వెయిటింగ్ లిస్టులో చేరారు. ఆర్టిఫిషియల్ గుండె.. గుండె మార్పిడికి పూర్తిగా కొత్త ఆశలకు నాంది పలికిందని అన్నారు. రాబోయే దశాబ్దంలో దాత గుండె కోసం వేచి ఉండలేని రోగులకు లేదా దాత గుండె అందుబాటులో లేనప్పుడు కృత్రిమ గుండె ప్రత్యామ్నాయంగా మారడాన్ని మనం చూస్తాం' అని ఆస్ట్రేలియన్ రోగి కోలుకోవడాన్ని పర్యవేక్షిస్తున్న క్లినికల్ ట్రయల్స్ కోసం పరికరాన్ని సిద్ధం చేయడంలో పాల్గొన్న వైద్యుడు హేవార్డ్ అన్నారు. ఈ పరికరాన్ని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభ సాధ్యాసాధ్య అధ్యయనంలో పరీక్షించారు. దీనిలో భాగంగా ఐదుగురు రోగులు ఈ పరికరాన్ని విజయవంతంగా అమర్చారు. మొదటిది గత జూలైలో, టెక్సాస్ మెడికల్ సెంటర్‌లో శస్త్రచికిత్స సమయంలో ఎండ్–స్టేజ్ గుండె వైఫల్యంతో బాధపడుతున్న 58 ఏళ్ల వ్యక్తికి ఇంప్లాంట్ చేశారు. దాత అందుబాటులోకి వచ్చే వరకు అది అతన్ని ఎనిమిది రోజులు సజీవంగా ఉంచింది. ఇలా ఈ అధ్యయనంలో మరో నలుగురు రోగులకు అమర్చారు.

## తెలంగాణ ఆర్టీసీలో ఏం జరుగుతోంది



హైదరాబాద్, మార్చి 13,తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంగళవారం జరిగిన ఈ సంఘటన తెలంగాణ వ్యాప్తంగా చర్చకు కారణమైంది. తెలంగాణ ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గా సజ్జనార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. విధి నిర్వహణలో ఎంతో నిక్కచ్చిగా ఉంటారని ఆయనకు పేరు ఉంది. సజ్జనార్ గతంలో వరంగల్ ఎస్పీగా పని చేసినప్పుడు ఇద్దరు అమ్మాయిల మీద ఓ దుండగుడు యాసిడ్ తో దాడి చేశాడు. ఆ తర్వాత రోజుల వ్యవధిలోనే బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా సజ్జనార్ చర్యలు తీసుకున్నారు. ఇక వెటర్నరీ డాక్టర్ పై జరిగిన సామూహిక హత్యాచారం గతంలోనూ సజ్జనార్ కీలక చర్యలు తీసుకున్నారు. ఈ రెండు ఘటనలు సజ్జనార్ ను తెలంగాణ ప్రజలకు దగ్గర చేశాయి. విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా ఉంటారు.. అవినీతికి తావు ఇవ్వరని సజ్జనార్ కు పేరుంది. కరోనా సమయంలో హైదరాబాద్ లోని ఓ కమిషనరేట్ కు సీపీ గా పనిచేస్తున్న సమయంలో సజ్జనార్ ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. అవసరమైన వారికి ప్లాస్మా అందేలా చేశారు. ఇక వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలకు పోలీస్ శాఖ తరపు నుంచి సహాయ సహకారాలు అందేలా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ.. సజ్జనార్ కు ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చింది. ఆయనను ఆర్టీసీ ఎండిగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏడాది నుంచి సజ్జనార్ ఆర్ టి సి ఎం డి గా సేవలందిస్తున్నారు. ఆర్టీసీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటు ఆయన ఆలోచనలో నుంచి పుట్టుకు వచ్చినదే. ఎలక్ట్రిక్ బస్సుల వల్ల ఆర్టీసీపై భారం భారీగా తగ్గుతున్నది. అయితే అటువంటి సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ మంగళవారం ఆర్టీసీలోని కొంతమంది ఉద్యోగులు వినూత్న నిరసనకు దిగడం సంచలనగా మారింది. సజ్జనార్ అవినీతికి పాల్పడ్డారంటూ ఉద్యోగులు తొమ్మిది పేజీలతో కూడిన లేఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పంపించారు. అయితే దీనిపై ఆర్టీసీ వెంటనే స్పందించింది. ఆర్టీసీ లో పనిచేస్తున్న కొంతమంది డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ గార్డులు సంస్థ నిబంధనలకు వ్యవహరించారట. దీనిపై ఫిర్యాదులు రావడంతో సజ్జనార్ వేగంగా చర్యలు చేపట్టారట. ఆరోపణలు నిజమని తేలడంతో 400 మందిని ఉద్యోగాలలో నుంచి తొలగించారట. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారు మొత్తం మంగళవారం నిరసనకు దిగారు. ఏకంగా సజ్జనార్ పై అవినీతి ఆరోపణలు చేశారు. మరోవైపు ఆర్టీసీ సంస్థ కూడా తొలగించిన ఆ 400 మంది ఉద్యోగులకు సంబంధించిన కీలక వీడియోలను విడుదల చేసింది. దీంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా రంజుగా మారింది. సజ్జనార్ ఇప్పటివరకు ఎన్నో చోట్ల పని చేశారు. ఎక్కడ కూడా అవినీతి ఆరోపణలు రాలేదు. ఆడపిల్లలపై దాడులకు పాల్పడే వ్యక్తులపై సజ్జనార్ కఠినంగా వ్యవహరించారు. అటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా చూశారు. ఇక శాంతి భద్రతలను కాపాడే విషయంలో సజ్జనార్ ఏమాత్రం రాజీ పడేవారు కాదు. అయితే అటువంటి వ్యక్తిపై ఉద్యోగులు ఆరోపణలు చేయడం సంచలనంగా మారింది. మరి ఈ సంఘటన ఇంకా ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

## ఫ్యూచర్ సిటీ పరిధిలోకి 56 గ్రామాలు

హైదరాబాద్, మార్చి 13, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర విస్తరణపై ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి సిద్ధమైంది. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో 30 వేల ఎకరాల్లో కొత్త నగరాన్ని అభివృద్ధి చేయనున్నారు. తాజాగా.. ఫ్యూచర్ సిటీ కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరిట కొత్త సంస్థను రేవంత్ సర్కార్ ఏర్పాటు చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా 7 మండలాల పరిధిలోని 56 రెవెన్యూ గ్రామాలతో ఎఫ్ సీడీఏ పరిధిని డిసైడ్ చేశారు. ఈ అథారిటీలో సీఎం ఛైర్మన్‌గా, మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పరిశ్రమలు, ఐటీ వాణిజ్య శాఖ మంత్రులు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. సీఎస్ ఫైనాన్షియల్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, పరిశ్రమలు, ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ, పర్యావరణ, అటవీ శాఖ చీఫ్ సెక్రటరీ, ఎఉఎఎఅ మేనేజింగ్ డైరెక్టర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ డీటీసీపీ సభ్యులుగా ఉంటారు. అథారిటీ కమిషనర్ మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ బుధవారం (మార్చి 12) ఉత్తర్వులు జారీచేశారు. హైదరాబాద్ ఓటర్ రింగు రోడ్డు అవతల ఉన్న ప్రాంతాలు.. ముఖ్యంగా శ్రీశైలం నేషనల్ హైవే– నాగార్జునసాగర్ హైవేకు మధ్య ఉన్న ప్రాంతాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఫ్యూచర్‌సిటీ పరిధిలోకి వచ్చే 36 గ్రామాలు గతంలో హెచ్ఎండీఏ పరిధిలో ఉండగా.. తాజాగా వాటిని ఎఫ్‌సీడీఏకు బదిలీ చేశారు. ఎఫ్ సీడీఏ పరిధిలోకి మొత్తంగా 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలను చేర్చుతూ గెజిట్ విడుదల చేశారు. కందుకూరు మండలం: దాసర్లపల్లి, అన్నోజిగూడ, దెబ్బడగూడ, గూడూర్, గుమ్మడవల్లె, కందుకూరు, కొత్తూర్, గఫూర్‌నగర్, లేమూర్, మాదాపూర్, మీర్‌ఖాన్‌పేట, మొహమ్మద్ నగర్, ముచ్చర్ల, పంజాగూడ, రాచలూర్, సర్వరావులపల్లె, తిమ్మాయిపల్లె, తిమ్మాపూర్ఇబ్రహీంపట్నం మండలం: కప్పపహాడ్, పోచారం, రామ్‌రెడ్డిగూడ, తులేకలాన్, తుర్కగూడ, ఎలిమినేడు, ఎర్రకుంట, తడ్లకల్వయాచారం మండలం: చౌదరిపల్లి, గున్‌గల్, కొత్తపల్లి, కుర్మిద్ద, మేడిపల్లి, మల్కాజిగూడ, మొగుళ్లవంపు, నక్కర్త, నానక్‌నగర్, నంది వనపర్తి, నజ్దిక్ సింగారం, తక్కెళ్లపల్లి, తాటిపర్తి, తులేఖుర్ద్, యాచారం, చింతపట్ల, నల్లవెల్లి.

కడ్తాల్ మండలం: చెర్లికొండపట్టి కల్వకుర్తి, చెర్లికొండపట్టి పద్కల్, ఏక్‌రాజ్‌గూడ, కడ్తాల్, కర్కాల్ పహాడ్, ముద్విన్

ఆమన్‌గల్ మండలం: కోనాపూర్, రామనూతుల

మహేశ్వరం మండలం: , మొహబ్బత్‌నగర్, తుమ్మలూర్

మంచాల మండలం: ఆగపల్లి, నోముల, మల్లికార్జునగూడ

కాగా, ఈ గ్రామాలకు మహర్దశ పట్టనుంది. ప్రస్తుతం పల్లెలుగా ఉన్న ఈ గ్రామాలు పట్టణాలుగా మారనున్నాయి. ఊహించని విధంగా అభివృద్ధి జరగనుంది. భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. హైదరాబాద్‌కు 60 కి.మీ దూరంలో ఉన్న యాచారం మండలం నల్లవెల్లి లాంటి గ్రామంలో ప్రస్తుతం ఎకరం రూ. కోటి వరకు ఉండగా.. ఆ ధర మరింత పెరగనుంది. కొత్తగా పరిశ్రమలు ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి అవకాశాలు రానున్నాయి.

## విజిబుల్ పోలీసింగ్ పెంచడం...

### రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.



కర్నూలు(విజయ సారథి):గత నెల రోజుల నుండి డ్రంకన్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు. బహిరంగ ప్రదేశాలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా పెట్టారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలుజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు. గత (ఫిబ్రవరి) నెలలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. డ్రంకన్ డ్రైవ్ కేసులు 1,022 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,976 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/– జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా కొనసాగుతోనీది.? జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 144 కోట్లు దాటిన భారత జనాభా

న్యూఢిల్లీ, మార్చి 13, (న్యూస్ పల్స్)పంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా గుర్తింపు ఉన్న భారత్‌లో జనాభా రోజు రోజుకూ పెరుగుతూనే ఉంది. 150 కోట్లవైపు వేగంగా దూసుకెళ్తోంది. మరో 77 ఏళ్లలో భారత జనాభా 2011 లెక్కల ప్రకారం రెట్టింపు అవుతుందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనా వేసింది. ఈమేరకు తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈమేరకు పేర్కొంది. ఈ నివేదికలో ఇంకా చాలా ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పదేళ్లుగా ఇండియాలో శిశు మరణాలు బాగా తగ్గాయని తెలిపింది. 2011లో జరిపిన జనాభా లెక్కల ప్రకారం భారత జనాభా 121 కోట్లు. ఇప్పుడు అది 144.17 కోట్లకు చేరిందని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి అంచనా వేసింది. 13 ఏళ్లలో 23 కోట్ల మంది పెరిగినట్లు తెలిపింది. ఇక చైనా 142.5 కోట్ల జనాభాతో ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఇక ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత్‌లో యువ జనాభా పెరిగింది. జనాభాలో 14 ఏళ్లలోపు వారు 24 శాతం మంది ఉన్నారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న టీనేజర్లు 17 శాతం ఉండగా, 10 నుంచి 24 ఏళ్ల మధ్య యువత 68 శాతం ఉంది. ఇక 65 ఏళ్లు దాటిన వారి జనాభా కేవలం 7 శాతంగా ఉంది. ఇండియాలో యువ జనాభా ఎక్కువగా ఉండడం దేశ అభివృద్ధికి అనుకూల అంశం. ఇక భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరిగాయని ఐక్యరాజ్య సమితి తెలిపింది. అందుకే ప్రజలు ఎక్కువ కాలం జీవిస్తున్నట్లు వెల్లడించింది.

## జగిత్యాల జిల్లాలో ఆన్ లైన్ మోసం

### లక్ష పెట్టుబడి పెడితే రోజుకు రెండు వేలు ఇస్తామని మోసం

### జిల్లా వ్యాప్తంగా వందలాది మంది బాధితులు


జగిత్యాల మార్చి 13,అమాయక ప్రజల నమ్మకమే పెట్టుబడిగా నయా మోసానికి తెర లేపాడు జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఫోటో గ్రాఫర్ కస్తూరి రాకేష్. మెటా ఫౌండ్ అనే ఆన్ లైన్ సంస్థ లో పెట్టుబడి పెడితే లక్షకు రోజుకు రెండు వేల లాభం వస్తుందని నమ్మబలికాడు. మొదట్లో కొందరికి లాభం నమ్మించేలా వ్యవహరించాడు. నిజమేనని భావించిన అమాయక ప్రజలు వందలాది మంది లక్షలాది రూపాయలు ఆన్ లైన్ లో పెట్టుబడి పెట్టారు. ఒకరు కాదు ఇద్దరు కాదు జిల్లా వ్యాప్తంగా 1200 మంది వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. కొడిమ్యాల కు చెందిన పది మంది 70 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. రోజులు నెలలు గడిచిన లాభం మాట దేవుడెరుగు అసలు కూడా వచ్చే పరిస్థితి లేకపోవడంతో మోస పోయామని భావిస్తు రాకేష్ ఇంటికి చేరి ఆందోళనకు దిగారు. రాకేష్ భార్య డయల్ 100 కు కాల్ చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. రాకేష్ ఇంటి వద్ద ఆందోళనకు దిగిన బాధితులను స్టేషన్ కు తరలించి విచారించగా ఆన్ లైన్ మోసం వెలుగులోకి రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. నయా మోసం పై ఆరా తీస్తున్నారు.

## జగిత్యాలలో భారీ చోరీ

జగిత్యాల,జగిత్యాల జిల్లా కోరుట్లలో దొంగలు రెచ్చిపోయారు. ఉదయం పూట రాంనగర్ కాలనీ లో తాళం వేసిన ఇంట్లో చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు. జ్యోతి అనే మహిళ ఉదయం తన కూతురు ఇంటర్మీడియట్ సెకండియర్ ఎగ్జామ్ కోసం వెళ్ళగాగ ఆమె బట్టల షాపుకు వెళ్ళింది. ఇంటికి తిరిగి వచ్చే సరికి డోర్ కు ఉన్న తాళం పగలగొట్టి ఉండడంతో ఇంట్లోకి వెళ్లి చూసింది. ఇంట్లో ఉన్న 4 లక్షల నగదు రెండు తులాల బంగారం దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. ఇంట్లోకి చొరబడిన వ్యక్తులు ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరిగా చేసి నాలుగు లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్లడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సంఘటన స్థలం చేరుకొని విచారణ చేపట్టారు.

# మానవ చరిత్ర మలుపుల గుట్టు విప్పిన మహోన్నతుడు' కారల్ మార్క్స్

## -నేడు ఆయన వర్ధంతి



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )మానవ జాతి చరిత్ర అంతా అతీత శక్తుల, పుణ్యపురుషుల సృష్టింగా గోషిస్తుంటే మానవుడే చరిత్ర నిర్మత అన్న మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ . ప్రకృతిలోని సకల జీవకోటికి భిన్నంగా మానవుడు పరికరాలు ఉత్పత్తి చేసి ప్రకృతిని తనకు బానిసగా చేసుకొని మానవ చరిత్రను తానే నిర్మించాడని మార్క్స్ ఉద్బోధించాడు .చారిత్రక భౌతిక వాదంతో గత చరిత్రనే కాదు భవిష్యత్ ఎలా నడుస్తుందో వివరించి చెప్పిన మహోన్నతుడు. అద్భుతమైన అధ్యయనంతో అనితర సాధ్యమైన కృషితో మానవజాతిని ప్రభావితం చేశాడు. మరణించి 134 ఏళ్ళు లైనా ప్రపంచాని ప్రభావితం చేస్తూనే వున్నాడు. ఆయన చూపిన మార్గంలో కోటాను కోట్ల మంది పయనిస్తూనే వున్నారు.మార్క్స్ జీవించి నాటిక ప్రపంచ పరిస్థితి అప్పటికి వెనుకబడివున్న ఐరోపాఖండంలో "ఫ్యూడలిజం"కు వ్యతిరేకంగా సాగిన పోరాటాలు కొత్తసమాజ నిర్మాణానికి బాటలువేశాయి. ఈ పోరాటాలు14వ శతాబ్దం నుండి సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలే వేశాయి. 1455లో గూటెన్‌బర్గ్ అచ్చుయంత్రం తయారీ తో ప్రారంభించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం 1765 ఆవిరి యంత్రం రంగంలోకి రావటంతో నూతనదశకు చేరింది. పెట్టుబడిదారీ వర్గంతోపాటు ఆవిర్భావించిన కార్మికవర్గం అర్ధబానిస జీవితానికి విముక్తి లభిస్తుందని అనుకున్న వేతన బానిస గా మార్చింది. "లాభం" లతో కొత్త దోపిడీకి తెరలేచింది. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికవర్గం ఉధృతమైన పోరాటాలను ప్రారంభించింది. పనిగంటల తగ్గింపు, జీవించటానికి సరిపడే వేతనం, మెరుగైన పనిపరిస్థితులు, ప్రజాస్వామిక హక్కులకోసం కార్మిక సంఘాలు పెట్టుబడిదారీ,భూస్వామ్య ప్రభుత్వాలపై తిరుగుబాటు చేశాయి.1818 మే 5న ఐరోపా ఖండం జర్మనీలోని "ట్రయర్" నగరంలో కారల్ మార్క్స్ జన్మించాడు. తొమ్మిది మంది తోబుట్టువులలో మూడవవాడు "మార్క్స్". "ట్రయర్" నగరం ఫ్రెంచి విప్లవ ప్రభావం కలిగి నగరం. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల గురించి చర్చ సాగుతుండేది. ఆ ప్రభావం మార్క్స్ కుటుంబంపై వుంది.17 ఏళ్ళ వయసుకు స్కూలు చదువు ముగించిన మార్క్స్ గురించి ప్రోగ్రెస్ రిపోర్టులో ఇలా వుంది. "అతడు చాలా తెలివిగల విద్యార్థి. ప్రాచీన సాహిత్యంలోనూ, జర్మన్‌భాషలోనూ, చరిత్ర పాఠాల్లోనూ అత్యంత ప్రతిభ కనబరిచాడు. గణితంలో అమోఘమైన ప్రజ్ఞచూపాడు. ఫ్రెంచి భాష విషయంలో అంత పరిశ్రమ చేయనట్లుంది." ఈ విధంగా స్కూలు చదువులోనే మార్క్స్ ప్రతిభా వంతుడుగా వున్నాడు.వృత్తి ఎంపికలో యువకుని భావాలు అనే తొలి వ్యాసంలోనే మార్క్స్ "అత్యధిక ప్రజలకు అమిత సంతోషం కలిగించే వాడే నిజమైన అదృష్టవంతుడు" అన్నాడు. ఆవిధంగానే తన జీవిత సర్వస్వాన్ని ప్రజల శాశ్విత సంతోషానికి అంకితం చేసినవాడయ్యాడు. 1835 బెర్లిన్ విశ్వవిద్యాలయం నుండి "లా" పట్టాపొంది, 1839లో "డెమోక్రటిస్ ఎపిక్యురస్ తత్వాల మధ్య వ్యత్యాసం"అనే థీసిస్‌కు డాక్టరేట్ పొందాడు. ఆనాటి విప్లవభావాలను వంటబట్టించుకొన జర్మన్ తత్వవేత్త "హెగెల్" శిష్యుడుగా మారాడు. రాబర్ట్‌ఓవెన్, సెయింట్ సైమన్ రచనల అధ్యయనంతో సోషలిస్టుభావాలతో ముందడుగు వేశాడు. కొత్తభావాలతో పదునెక్కిన ఆయన ఒక ప్రగతిశీల పత్రికకు సంపాదకుడుగా మారి అనేక వ్యాసాలు ప్రచురించాడు. 1842లో ఎంగెల్సుతో పరిచయమై జీవిత పర్యంతం శ్రామికవర్గానికి నిజమైన మిత్రులుగా నిలబడ్డారు.1843లో తను ప్రేమించిన "జెన్నీవేస్ట్‌ఫాలెన్" వివాహమాడాడు. నూతన పత్రికను ప్రారంభించటం కోసం ఫ్రాన్స్ రాజధాని పారిస్ చేరాడు. ఫ్రాన్స్ విప్లవం కార్మివర్గానికి ద్రోహం చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ "వ్యక్తిగత ఆస్తిపై ఆధారపడిన వ్యవస్థ కార్మికుల శ్రమను దోచుకునే అవకాశం పెట్టుబడిదారులకిచ్చింది" అని విశ్లేషించాడు. 1846లో "జర్మన్ భావజాలం" అనే గ్రంధం ద్వారా నూతనసిద్ధాంతమైన "చారిత్రక భౌతికవాద" సిద్ధంతం ప్రతిపాదించాడు." తత్వవేత్తలు ప్రపంచాన్ని పరిపరివిధాల వ్యాఖ్యానించారు. అసలు విషయం దాన్ని మార్చటం" అని ప్రతిపాదించాడు . కార్మికవర్గ సిద్ధాంతానికి శ్రీకారం చుట్టి పెట్టుబడిదారీ సిద్ధాంత సమర్థకులతో పోరాటానికి కార్మికుల కు ఆయుధం ఇచ్చాడు. ప్రవాసుల లీగుతో ప్రారంభించి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం వరకు అనేక కార్మికవర్గ సంస్థలను నిర్మింనంలో మార్క్స్ ప్రధానపాత్ర నిర్వహించాడు. ఆకాలంల్లో జరిగినపోరాటాలన్నింటికీ మార్క్స్ మార్గదర్శి. సిద్ధాంతకర్త. ఎదురైన అనేక ప్రశ్నలకు సమాధానాలిచ్చాడు. చారిత్రక భౌతికవాదం, వర్గపోరాటం, సోషలిస్టు విప్లవాల గురించి వివరణ ఇస్తూ "ప్రపంచ కార్మికులారా ఏకంకండి,పోయేదేమిలేదు బానిస సంకెళ్ళుతప్ప" అనే పిలుపుతో " కమ్యూనిస్టు ప్రణాళికను" ప్రపంచ కి ఇచ్చారు. అది ప్రపంచ కార్మికవర్గ నికి వెలుగుబాట చూపింది. యూరప్‌లో ని అన్ని విప్లవాల్ల అనుభవంనుండి మార్క్స్, "కార్మికవర్గానికి బలమైన కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం" అవసరం అని పిలుపునిచ్చారు.మార్క్స్ జీవితం కష్టాలతో సహవాసం'క్లిష్టమైన నిరంతరం అధ్యయనం .జర్మనీలో పుట్టి యూరప్‌లోని అనేక దేశాల నుండి బహిష్కరణకు గురై 1849 నుండి లండన్‌లో ప్రవాసిగా జీవితం గడుపుతూ చివరివరకు అక్కడే మరణించారు. దుర్భర దారిద్రంలో వుంటూకూడా కడవరకు కార్మికవర్గంతోనేలిచాడు. ప్రపంచంలో అతిపెద్ద గ్రంధాలయమైన లండన్ లోని బ్రిటీష్ మ్యూజియంలో 25 ఏళ్ళ వెచ్చించి పెట్టుబడిదారీ విధానాన్నం గుట్టు విపే "పెట్టుబడి" గ్రంధాం కార్మికవర్గం చేతిలో నూతన ఆయుధాన్ని వుంచాడు.న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్‌కు వ్యాసాలు వ్రాస్తూ భారతదేశాన్ని గురించికూడా పరిశీలన చేశాడు. 1853లో 3 వ్యాసాలు, 1857 సిపాయిల తిరుబాటు అనంతరం ఎంగెల్స్‌తో కలసి 16 నెలల కాలంలో 28 వ్యాసాలు వ్రాశాడు. వలస దోపిడీ తీవ్రంగా ఖండిరచడమేకాక వలసాధిపత్యానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలను బలపర్చాడు.1883 మార్చి 14న కన్నుమునినాయన సమాధివద ఎంగెల్స్ చేసిన ప్రసంగం "మార్క్స్ అందరికంటె ఎక్కువగా ద్వేషించబడిన, నిందించబడిన వ్యక్తి. ప్రభుత్వాలు నియంతృత్వం, ప్రజాస్వామికం ఏపేర్లతో వున్నా తమ భూభాగాలనుండి ఆయన్ని బహిష్కరించాయి. బూర్జువాలు, మితవాదులు, అతివాదులు, ఆయనమీద నిందలు గుప్పించడానికి పోటీవడ్డారు. అయినా ఆయన సైబీరియా నుండి కాలిఫోర్నియా దాకా యూరప్, అమెరికా ఖండాల్లోని సకలభాగాలలోని లక్షోపలక్షల విప్లవకార్మికులచేత ప్రేమించబడి, పూజింపబడి, వాళ్ళకు దుఖం కలిగిస్తూ మరణించాడు. ఆయనకు చాలా మంది వ్యతిరేకులున్నపటికీ వ్యక్తిగత శత్రువు ఒక్కరుకూడా లేడని చెప్పడానికి నేను సాహసిస్తున్నాను. ఆయన పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. ఆయన కృషికూడా సఫలమౌతుంది. ఈ దుర్మార్గపు దోపిడీ వ్యవస్థ సమర్ధకులు మార్క్సిజం మరణించిందని వాదిస్తు న్నానా ప్రపంచంలోని కార్మికులు, పీడిత వర్గాలు, తమ విముక్తికోసం మార్క్సిజం గురించి చర్చిస్తున్నారు. ప్రపంచం అంతా పోరాడే కార్మికుల నుండి పోప్ వరకూ ప్రస్తుతం సంక్షోభా నికి కపరిష్కారంగా మార్క్సను అధ్యయ నం చేస్తున్నారు. ఏప్పటికీ మార్క్సిజమే సమాజాన్ని ముందునడిపించగల మార్గం. మారుస్తున్న అధ్యయనం చేయడం మార్చు అనుసరించడం నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు ఉత్తమ పరిష్కారం .

# అక్రమ దందాతో అధికారులకు బెదిరింపులు

కరీంనగర్, మార్చి 13, )జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మెట్ పల్లి మండలాల్లో గత కొంత కాలంగా అక్రమ ఇసుక రవాణాతో పాటు భూమి సెటిల్మెంట్ దందాలు చేస్తూ ఎదిరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించిన ముగ్గురిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు సెల్ ఫోన్లు, 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.మీడియా సమక్షంలో వారిని చూపించి మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. మెట్ పల్లి మండలం రాజేశ్వరరావు పేట కు చెందిన రెంజర్ల అజయ్, మెట్ పల్లి కి చెందిన బత్తుల భరత్, జెట్టి లక్ష్మణ్ ముగ్గురు ముఠాగా ఏర్పడి అక్రమ దందాకు తెరలేపారు.నిందితులు మెట్‌పల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడమే కాకుండా సెటిల్మెంట్ దందాలు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశారు. చెప్పినట్టు ఎవరైన వినకపోతే వారిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించి అందిన కాడికి దండుకునేవారని పోలీసులు తెలిపారు.గత నెల ఫిబ్రవరి 12న రేంజర్ల అజయ్.. రాజేశ్వరరావు పేటలో అక్రమంగా మొరం రవాణా చేస్తుండగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డీఈఈ లక్కంపల్లి అరుణోదయ కుమార్ అడ్డుకున్నారు. అజయ్ ఈ విషయాన్ని రమేష్ కు ఫోన్ ద్వారా చెప్పగా రమేష్ అక్కడికి చేరుకొని అరుణోదయ కుమార్ ను దూషించాడు.అక్రమ రవాణాను అడ్డుకున్న అరుణోదయ్ కుమార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించడంతో అతను అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత అరుణోదయ కుమార్ కు బత్తుల భరత్ ఫోన్ చేసి, కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించాడు.కేసు పెట్టకుండా ఉండాలంటే మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో భయపడ్డ అరుణోదయకుమార్ ఫోన్ ఫే ద్వారా రెండుసార్లు మొత్తం 1,10,000 రూపాయలు పంపించాడు. 40,000 నగదు ఇచ్చాడు. అయినప్పటికీ, ఇంకా 1,50,000 ఇవ్వాలని అధికారిపై ఒత్తిడి తీసుకురావడంతో, ఉదయ్ కుమార్ ఇబ్రహీపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇబ్రహీంపట్నం శివారులోని గండి హనుమాన్ వద్ద ముగ్గురిని అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో విలేకరిగా చలామణి అవుతూ అమాయకుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రభుత్వ అధికారులపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్న గట్టేపల్లి రాజశేఖర్ అనే వ్యక్తిని మెట్ పల్లి పోలీసులు చేశారు. కళానగర్ కు చెందిన గట్టేపల్లి రాజశేఖర్ గత కొంత కాలంగా ఆర్ ఆర్ న్యూస్ పేరిట విలేకరి ముసుగులో అమాయక ప్రజలు, వ్యాపారులు, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి ప్రకటించారు.ప్రస్తుతం అరెస్ట్ అయిన ముగ్గురితో ఈ విలేకరి అక్రమ దందాలకు పాల్పడమే కాకుండా బ్లాక్ మెయిల్ కు పాల్పడంతో చీటింగ్ కేసు నమోదు చేసి అధికారులను బెదిరించడం పై చట్ట పరంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమ దందాలకు పాల్పడినా, బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించినా పోలీసులను ఆశ్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాములమ్మ ఎంట్రీతో ఇబ్బంది తప్పదా...

మెదక్, మార్చి 13, )తెలంగాణ కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీల ఎంపిక కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా పరిస్థితి మారిందట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎంపికలో అధిష్టానం ఒకటి తలిస్తే..జరుగుతున్నది మాత్రం మరొకటి అన్నట్లుగా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాస్త బలహీనంగా కాంగ్రెస్ పార్టీని స్ట్రెంథెన్ చేసేందుకు విజయశాంతికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందట కాంగ్రెస్ పార్టీ.గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు ఏడు స్థానాలు వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పర్ఫామెన్స్ చాలా వీక్‌గా అనిపించిందట. దీంతో అక్కడ పార్టీని బలోపేతం చేయడం కోసమే..గతంలో మెదక్ ఎంపీగా పనిచేసిన విజయశాంతిని శాసనమండలికి సెలెక్ట్ చేశారట కాంగ్రెస్ పెద్దలు.ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం విజయశాంతిని ఎమ్మెల్సీగా సెలెక్ట్ చేస్తే..అక్కడ పార్టీ పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మెదక్ జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు పీక్ లెవల్‌కు చేరాయి. ఇక ఇప్పుడు విజయశాంతి ఎంట్రీతో కొత్త గ్రూపు ఫామ్ అయ్యిందనే చర్చ జరుగుతోంది.విజయశాంతి పేరు ప్రకటన వెలువడగానే మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా చూసి షాక్ కు గురయ్యానని కామెంట్స్ చేశారు. అయితే విజయశాంతి అంటే ఉమ్మడి మెదక్ జిల్లాలోని సీనియర్లకు ఏమాత్రం గిట్టదట. మంత్రి దామోదర రాజనర్సింహాకు విజయశాంతికి మధ్య ఏమాత్రం పొసగదట. ఇక జగ్గారెడ్డి, విజయశాంతి మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుందనే టాక్ ఉంది.ఎమ్మెల్సీగా విజయశాంతి ఎంపికే చర్చకు దారితీస్తుంటే..మరో ప్రచారం ఆసక్తి రేపుతోంది. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో విజయశాంతికి ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది. ఇదే గనుక జరిగితే పరిస్థితి మరింత క్లిష్టంగా మారేలా ఉందట. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీనియర్ నేత దామోదర రాజనర్సింహకు.. విజయశాంతికి మధ్య గ్యాప్ ఉందట.ఇక విజయశాంతికి మంత్రిగా అవకాశం ఇస్తే.. దామోదర రాజనర్సింహ హవా తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. విజయశాంతి కేంద్రంగా కొత్త గ్రూప్ ఏర్పడి మరింత రచ్చ జరిగే అవకాశం లేకపోలేదనే చర్చ జరుగుతోంది.

# మరింత పెరిగిన హెచ్‌ఎండీ పరిధి

హైదరాబాద్, మార్చి 13, హైదరాబాద్ విస్తరణపై ఫోకస్ పెట్టిన రేవంత్ సర్కార్ తాజాగా హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ పరిధిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఊఓఅం స్థానంలో కొత్తగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌ను తీసుకొచ్చింది. హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు చుట్టూ.. తెలంగాణ ముఖచిత్రం మార్చేలా రీజనల్ రింగు రోడ్డు ప్రాజెక్టు పట్టాలెక్కిస్తుండటంతో భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని నగర పరిధిని విస్తరించారు. అందులో భాగంగానే హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం హెచ్‌ఎండీఏ విస్తీర్ణం 7,257 చదరపు కిలోమీటర్లు ఉంది. 7 జిల్లాలు, 74 మండలాలు, సుమారు 1000 గ్రామపంచాయతీలు, ఎనిమిది కార్పొరేషన్లు, 38కి పైగా మన్సిపాలిటీలు హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్నాయి. తాజాగా.. మరో 3 వేల చదరపు కిలోమీటర్లు విస్తరస్తూ.. హెచ్‌ఎంఆర్ పరిధిని 10,472.72 చదరపు కిలోమీటర్లగా నిర్ణయించారు. హెచ్‌ఎంఆర్ పరిధిలో 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 రెవెన్యూ గ్రామాలు ఉండనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఊఓఅం పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లాలు ఉన్నాయి. వీటితో పాటుగా కొత్తగా నల్గొండ, వికారాబాద్, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాలను చేర్చారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లో రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 533 రెవెన్యూ గ్రామాలున్నాయి. అతి తక్కువగా నాగర్‌కర్నూల్ జిల్లాలో మూడు గ్రామాలు మాత్రమే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే హెచ్‌ఎండీఏ పరిధిలో రెవెన్యూ గ్రామాలు ఉండగా.. వాటికి అదనంగా కొత్త గ్రామాలు హెచ్‌ఎంఆర్‌లో కలిపారు.జిల్లాల వారీగా గ్రామాలు చూసుకుంటే.. రంగారెడ్డి జిల్లాలో 533, మేడ్చల్-మల్కాజిగిరి163, యాదాద్రి-భువనగిరి 162, సంగారెడ్డి 151, మెదక్ 101, సిద్దిపేట 74, హైదరాబాద్ 64, వికారాబాద్ 54, నల్గొండ 31, మహబూబ్ నగర్ 19, నాగర్ కర్నూల్ 3 గ్రామాలతో కలిపి మె?త్తం 1,355 గ్రామాలు హెచ్‌ఎంఆర్ పరిధిలో ఉండనున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసే హెచ్‌ఎంఆర్ పరిధితో ఆయా మండలు, గ్రామాల్లో భూములకు రెక్కలు రానున్నాయి. నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే డిమాండ్ లక్షలు, కోట్లలో ఉండగా.. కొత్తగా చేరే మండలాల్లో భూముల ధరలు ఆకాశాన్ని తాకే ఛాన్స్ ఉంది.

డబుల్ డెక్కర్ కారిడార్

హైదరాబాద్ నగరం విశ్వనగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య కాగా.. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే నగరంలో కొత్త ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు నిర్మించారు. ఇక ఉత్తర తెలంగాణ ప్రజలు హైదరాబాద్ నగరంలోకి ఈజీగా చేరుకునేందుకు జాతీయ రహదారి 44పై సికింద్రాబాద్ జంక్షన్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీఫాం వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ ఇప్పటికే ఈ పనులకు శంకుస్థాపన చేశారు.తాజాగా ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. ఈ ఎలివెటేడ్ కారాడార్ నిర్మాణంలో భాగంగా.. బేగంపేట వద్ద సొంరగం నిర్మించాల్సి ఉంది. ఈ టన్నెల్ మార్గం పనులకు ఎయిర్‌పోర్టు అథారిటీ నుంచి తాజాగా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. మొత్తం కారిడార్ పొడవు 5.40 కిలోమీటర్లు కాగా.. ఇందులో టన్నెల్ మార్గం 0.6 కిలోమీటర్లు ఉండనుంది. బోయినపల్లి కూడలి నుంచి బాలంరాయి రోడ్డును కనెక్ట్ చేస్తూ ఈ సొరంగ మార్గం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఎలివేటెడ్ కారిడార్ కోసం ప్రైవేటు ఆస్తులను అధికారులు గుర్తించారు. త్వరలో బాధితులకు నష్టపరిహారం అందజేయనున్నారు. రోడ్డుకు రెండు వైపులా 200 మీటర్ల వరకు వెడల్పు చేయాల్సి ఉంది. దీంతో ఆ మేరకు ఆస్తులను అధికారులు గుర్తించారు. కంటోన్మెంట్‌లో రక్షణశాఖ ఆస్తులను కూడా హెచ్‌ఎండీఏకు అప్పగించే ప్రక్రియ జరుగుతోంది.కాగా, నేషనల్ హైవే 44పై రూ.1,580 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫామ్ రోడ్డు వరకు 5.40 కిలోమీటర్ల డబుల్డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్, జేబీఎస్ నుంచి శామీర్‌పేట ఔటర్ రింగు రోడ్డును కలుపుతూ 18.1 కిలోమీటర్ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడనుంది. మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ రూట్లలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పనున్నాయి. ప్రస్తుతం నగరం నుంచి బయటకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే 3 నుంచి 4 గంటలకు పైగా సమయం పడుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ జాతీయ రహదారి వైపు ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి.

# ఇంటర్ పరీక్షల్లో తప్పులు

హైదరాబాద్, మార్చి 13, తెలంగాణలో మార్చి 5వ తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ప్రశాంతంగానే పరీక్షలు జరుగుతున్నాయి. ఒక నిమిషం నిబంధన ఎత్తివేయంతో విద్యార్థుల్లో టెన్షన్ పోయింది. అయితే ఈ సారి పరీక్షల్లో వరుసగా తప్పులు వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రశ్నపత్రాల్లో అనేక తప్పులు గుర్తించబడ్డాయి, దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలు గతంలోనూ (ఉదా., 2019లో) చూసినట్లే మళ్లీ తలెత్తాయి, ఇంటర్ బోర్డు నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ప్రశ్నపత్రాల్లో అక్షర దోషాలు: మార్చి 11 జరిగిన ఫస్ట్ ఇయర్ బొటనీ, మ్యాథ్స్ పేపర్‌లలోగుర్తించారు. ఇంటర్ బోర్డు ఈ తప్పులను సవరించి విద్యార్థులకు తెలపాలని ఆదేశించింది.ముద్రణ లోపాలు: ఇంగ్లిష్ ప్రశ్నపత్రంలో 4, 5 పేజీల్లో మసకగా ముద్రణ జరిగిందని, దీనివల్ల ప్రశ్నలు స్పష్టంగా కనిపించలేదని తెలిపింది. దీనికి బోర్డు మార్కులు కేటాయిస్తామని ప్రకటించింది.ఆరు తప్పులతో తిప్పలు: మార్చి 12న ప్రశ్నపత్రాల్లో ఆరు తప్పులు గుర్తించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత సవరణలు చేయాలని బోర్డు సూచించడంతో విద్యార్థులు ఒత్తిడికి గురయ్యారు.

# కొండపర్తి గ్రామానికి మహర్దశ

వరంగల్, మార్చి 13, కొండపర్తి.. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ఆదివాసీ కుగ్రామం. బయటి ప్రపంచంతో పెద్దగా సంబంధాలు లేని చిన్నపాటి పల్లె. అంతగా అభివృద్ధి కూడా ఎరుగని ఆ ఊరు గతేడాది ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. గ్రామంలోని ఇళ్లు ధ్వంసం కాగా.. అక్కడి జనాలు కూడా కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. అక్కడి ప్రజల దీనావస్థను తెలుసుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చలించిపోయారు. ఆ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు.అప్పటి నుంచి ఆ గ్రామానికి మహర్దశ పట్టుకుంది. గవర్నర్ దత్తత తీసుకోవడం, మంత్రి సీతక్క చొరవ కలిసి రావడంతో ఆ ఊరు అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. గ్రామాన్ని సంపూర్ణ అభివృద్ధి వైపు అడుగులు వేయించాలన్న గవర్నర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ అధికారులు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కార్యాచరణ ప్రారంభించారు. ఈ మేరకు నిరుడు గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టగా.. అందులో పూర్తయిన కొన్ని పనులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మంగళవారం తన చేతుల మీదుగా ప్రారంభించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కొండపర్తి అనే కుగ్రామంలో కనీస సౌకర్యాలు లేక అక్కడి జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామంలో మొత్తంగా 68 కుటుంబాలు ఉండగా.. 324 మంది జనాభా ఉన్నారు. కాగా జాతీయ రహదారికి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే ఉన్నప్పటికీ కొండపర్తి గ్రామానికి సరైన రవాణా మార్గం లేదు. దాదాపు ఐదేళ్ల కిందట గిరిజన సంక్షేమశాఖ రూ.కోటి అంచనా వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినప్పటికీ అటవీశాఖ అభ్యంతరం వ్యక్తం చేయడంతో పనులు ఆగిపోయారు.దీంతో గ్రామానికి రోడ్డు సౌకర్యం కరువైంది. అంతేగాకుండా గ్రామంలో మురుగుకాల్వలు కూడా లేక జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దశాబ్దాల కిందట నిర్మించిన భవనంలోనే అక్కడ స్కూల్ నడిపిస్తుండగా.. అది కూడా శిథిలావస్థకు చేరింది.

దీంతో ఇక్కడి ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వచ్చేది2024 ఆగస్టు 31న కురిసిన భారీ వర్షాలు, టోర్నడో కారణంగా కొండపర్తి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎకరాల మేర చెట్లన్నీ నేలకూలాయి. అదే సమయంలో కొండపర్తి గ్రామంలో 18 ఇళ్లు కూడా ధ్వంసమయ్యాయి. ఒకేచోట పెద్ద ఎత్తున చెట్లు నేలకూలడం, అది కాస్త రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో స్థానిక మంత్రి సీతక్క, జిల్లా అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ సమయంలోనే కొండపర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడి ఇబ్బందులను గుర్తించారు.కాగా కొండపర్తి దీనావస్థ తెలుసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

# విజయసాయి అప్రూవర్ గా మారుతున్నారా...



విజయవాడ, మార్చి 13, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్దీ కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐఎ రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్లు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు "తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని " జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

# ఓడిపోయాక గుర్తొచ్చాయ... నాయనా

## సోషల్ మీడియాలో జగన్ పై సెటైర్లు

గుంటూరు, మార్చి 13, వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవం నాడు అధ్యక్షుడు చేసే పనే కదా అనుకోవచ్చు. అలా అయితే ఇప్పుడు మాట్లాడుకోవలసిన పనేముంది.2011, మార్చి 12న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అనగా వైఎస్సార్సీపీని ప్రారంభించారు. అంటే ఇప్పటికి 14 వార్షికోత్సవాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన జగన్ మోహనరెడ్డి ఎన్నిసార్లు జెండా ఎగరేశారో తెలుసా? రెండు లేదా మూడుసార్లు మాత్రమే?ఓ రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినోత్సవం అన్నది చాలా ముఖ్యమైంది. అలాగే పార్టీ మీటింగ్‌లు, అప్పుడప్పుడు పార్టీ ప్లీనరీలు వంటివి చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ తమ వార్షిక వేడుకలు మహానాడు పేరుతో జరుపుకుంటుంది. జనసేన తొలిసారిగా ప్లీనరీని జరుపుకోబోతోంది. వైఎస్సార్సీపీ ఇంతకు ముందు రెండుసార్లు ప్లీనరీని నిర్వహించింది. ఇవాళ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహనరెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఎగురేశారు.పార్టీ జెండాలను ఆయా పార్టీల అధ్యక్షులు తరచుగా ఏమీ ఆవిష్కరించరు కానీ ఆవిర్భావం రోజు మాత్రం తప్పనిసరిగా ఆ పనిచేస్తారు. కానీ 2011లో పార్టీని ప్రారంభించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు తొలిసారిగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉపఎన్నికల్లో విజయం తర్వాత పార్టీ అడ్రెస్ విజయవాడకు మారింది. అక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా జగన్ మోహనరెడ్డి మాత్రం పార్టీ కార్యాలయానికి ఎక్కువగా వెళ్లలేదు. ఈ పద్నాలుగేళ్లలో ఆయన జెండాను ఆవిష్కరించింది. పార్టీ కండువాను ధరించింది చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014లో హైదరాబాద్ లో శాసనసభ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో జగన్ మోహనరెడ్డి పార్టీ కండువాను ధరించారు. ఆ తర్వాత ఎప్పుడూ లేదు. 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో నిర్వహించిన ప్లీనరీలో కూడా పార్టీ కండువా వేసుకోలేదు. 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అసెంబ్లీకి వచ్చేప్పుడు కూడా వేసుకోలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు.. అంతకు ముందు చాలా తక్కువగా మాత్రమే పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం అయిన తర్వాత ఇక పార్టీ కార్యాలయం వైపే చూడలేదు. చాలా సార్లు విజయవాడ కార్యాలయంలోనూ.. ఆ తర్వాత తాడేపల్లి బైపాస్ కార్యాలయాల్లోనూ సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలే జెండాను ఆవిష్కరించారు.జగన్ మోహనరెడ్డికి జనంలో ఉన్న చరిష్మా వల్ల ఆయన తిరుగులేని మెజార్టీ సాధించారు కానీ.. ఆయన పార్టీని మాత్రం? జనరల్‌గా పార్టీని నడిపించే ప్రిన్సిపల్స్ ప్రకారం నడపలేదు. వైఎస్సార్సీపీకి కూడా హై లెవల్ నాయకుల కమిటీ ఉంది కానీ వాళ్లు సమావేశం అయ్యేది తక్కువ. వాళ్లతో జగన్ మీటింగ్ పెట్టేది మరీ తక్కువ . ఇక పార్టీ కార్యవర్గం, విస్తృత స్థాయి సమావేశాలు, పార్టీ అనుబంధ విభాగాలు మీటింగ్స్ గురించి మాట్లాడుకోవడానికి ఏం లేదు. వైఎస్సార్సీపీలో రాజకీయ వ్యవహారాలు అప్పట్లో ఉన్న త్రిమూర్తులు సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చూసుకునేవారు. విజయసాయిరెడ్డి పూర్తిగా ఉత్తరాంధ్రను.. వైవీ గోదావరి , రాయలసీమలను చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల వ్యవహారాలను సజ్జల చూసేవారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి– పార్టీకి మధ్య వారధిగా కూడా సజ్జలనే ఉన్నారు. ఇక జగన్ కుటుంబ ఆంతరంగిక బృందంలో చెవిరెడ్డి ఉంటూ.. పార్టీకి సంబంధించిన సర్వేలు, ఫీడ్‌బ్యాక్ మెకానిజం చూసేవాళ్లు. మొత్తం మీద పార్టీ సెటప్ ఇదే. అధికారంలోకి వచ్చిన తర్వాత అయితే ఆయన పూర్తిగా పార్టీకి అందుబాటులో లేరు.ముఖ్యమంత్రిగా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి పార్టీ కార్యకలాపాల్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారని వైసీపీ నేతలు కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు కానీ అదంత సమంజసంగా అనిపించదు. వైఎస్ జగన్ పార్టీని వద్దనుకోలేదు. పైగా ఆయన ఇంత వరకూ చరిత్రలో లేని విధంగా ఆ పార్టీకి జీవితకాల అధ్యక్షుడిగానూ ప్రకటించుకున్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఒప్పుకోలేదు అది వేరే సంగతి. జాతీయ పార్టీల్లో పార్టీ అధ్యక్షులుగా లేని సీఎంలు.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతారు. అంతెందుకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం బీజేపీ జాతీయ ప్లీనరీలో పాల్గొంటారు. ఇతర మీటింగ్‌లకు వెళతారు. తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పుడు అలాగే చేస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం అధ్యక్షుడు, సీఎం కూడా ఆయన ఈ దఫా కూడా చాలాసార్లు పార్టీ ఆఫీసుకు వెళ్లారు. అంతకు ముందూ చేశారు. అంతెందుకు జగన్ తండ్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం సీఎంగా పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు.ఈ విషయంపై పార్టీలో చర్చ జరిగినా ఆ విషయాన్ని ధైర్యంగా జగన్ కు చెప్పగలిగే వాళ్లు అప్పట్లో లేరు. కేవలం జగన్ ఇమేజ్ మీదనే తాము గెలిచాం కానీ.. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు లేవని ఆ పార్టీ నేతలు అంటుండేవారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ఆర్గనైజేషన్ ను బలపరచడానికి కొంత ప్రయత్నం చేసినప్పటికీ.. అదేమీ సక్సెస్ కాలేదు.2024లో ఘోరమైన ఓటమి తర్వాత పార్టీ అధినేత జగన్ మోనహరెడ్డిలో కొంత మార్పు వచ్చింది అనుకోవచ్చు. ఓడిపోయిన వెంటనే ఆయన పార్టీ నేతల మీటింగ్ పెట్టారు. ఇక నుంచి నేను మీ తోనే అని చెప్పారు. ఎక్కువగా పార్టీ నేతలను కలిశారు. ఐదేళ్లు పోరాటం చేద్దాం అని చెప్పారు. అంతే కాదు.. మొన్న అసెంబ్లీకి వైసీపీ కండువాను మెడలో వేసుకొని వచ్చారు. బహుశా ఈ 14 ఏళ్లలో ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఓ 2–3 సార్లు మాత్రమే అలా కండువాతో చూసి ఉంటారు అంతే. ఇప్పుడు తరచుగా పార్టీ కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కార్యాలయం ఆయన ఇంటి ప్రాంగణంలోనే ఉంది. ఒకప్పుడు సీఎం క్యాంప్ ఆఫీసుగా పనిచేసిన కార్యాలయాన్నే ఇప్పుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. ఆయన ఇప్పుడు తరచుగా అక్కడకు వస్తున్నారు నేతలతో మాట్లాడుతున్నారు. చాలా మారిపోయారు. ఆ మార్పులో భాగమే.. ఇప్పుడు పార్టీ జెండా ఎగరేయడం. ఓడిపోయాక కానీ పార్టీని పట్టించుకోవాలని తెలిసిరాలేదు అని కొంతమంది సణుగుతుంటే.. ఏదైతే ఏంటి మాకు కావలసింది ఇదే అని ఆ పార్టీ కార్యకర్తలు ఖుషీ అవుతున్నారు.

# టీడీపీకి ట్రబుల్ షూటర్ కావలెను...

విజయవాడ, మార్చి 13, ఏపీ రాజకీయాలు గమనిస్తున్న వాళ్లకి స్పష్టంగా ఒక విషయం అయితే అర్థమవుతోంది. టీడీపీలో నెమ్మదిగా సీనియర్లను పక్కన పెడుతూ యువరక్తాన్ని పార్టీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక పదవులు వాళ్లకే దక్కుతున్నాయి. 2024 ఎన్నికల్లో గెలిచాక అధిక శాతం మంత్రి పదవులు యువకులకు కొత్తగా ఎమ్మెల్యేలగా ఎన్నికైన వాళ్లకు దక్కాయి. ప్రస్తుత జనరేషన్‌కి ఇది కరెక్టే. కానీ దీనిలో ఒక చిన్న ఇబ్బంది కూడా కనిపిస్తోంది. చాలామంది సీనియర్లు సైలెంట్ అయిపోవడంతో కీలకమైన అంశాల్లో ఇంకా చెప్పాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు కనిపిస్తోంది. సంక్షోభాన్ని పరిష్కరించి పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చే ట్రబుల్ షూటర్స్ కరవైపోయారు. ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదురైనప్పుడు పరిష్కరించాలంటే దానికి కచ్చితంగా సీనియారిటీ కావాలి. ప్రత్యర్థి పార్టీలు ఏదైనా అంటే కౌంటర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇటువైపు నుంచి మరో తిట్టే వాళ్లే ఉంటున్నారు. కానీ ఆ విమర్శలను పార్టీకి అనుకూలంగా మార్చే నైపుణ్యం సీనియారిటీతోనే వస్తుంది. ప్రస్తుత టిడిపిలో అది లోపించిందన్న అభిప్రాయం ఉంది. ఒకప్పుడు చంద్రబాబుకి అండగా ఎర్రన్నాయుడు, కడియం శ్రీహరి, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, లాల్ జన్ బాషా లాంటి నేతలు ఉండేవారు. తర్వాత కాలంలో దేవినేని ఉమా, తలసాని శ్రీనివాస్ యాదవ్, మోత్కుపల్లి నరసింహులు ఇలా లిస్టు పెద్దగానే ఉండేది. ఇప్పుడు పార్టీలో ఉన్నవాళ్లు ఎక్కువ మంది వ్యాపారస్థులు, యువకులు కావడంతో ఆ ట్రబుల్ షూటర్ స్థానం లోపించిందన్న మాటలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. టిడిపి ఇటీవల కాలంలో రెండు ఘటనల్లో సీనియరిటీ లేమిని ఎదుర్కొంది. మొదటిది గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ. రెండోది గుంటూరు మిర్చి యర్డు అంశం. గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించి ఉన్న ఇబ్బందులను, రిజర్వేషన్ వివాదాన్ని నారా లోకేష్ దృష్టికి సరైన సమయంలో అధికారులు తీసుకెళ్లలేదని అంటారు. ఆ తర్వాత జరిగిన తతంగం అందరికీ తెలిసిందే. తాము ఇచ్చిన జీవో 77కు విరుద్ధంగా తామే ఇచ్చిన నోటిఫికేషన్ కావడంతో విపక్ష వైసిపి దీనిలో పెద్దగా కలుగజేసుకోలేదు. కానీ టిడిపికి చాలా ఇబ్బంది కలిగించే పరిణామాలే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 90 వేలమంది అభ్యర్థులకు సంబంధించిన అంశం కావడంతో వారిలో ఎంత మందిలో ఇంకా దీనిపై వ్యతిరేకత ఉందో బయటకు తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని డీల్ చేయడంలో కూటమి ఫెయిల్యూర్ అనే చెప్పాలి. రెండోది గుంటూరు మిర్చి యార్డ్‌లో జగన్ నిరసనకు వెళ్లిన అంశం. మిర్చి రేటు పెంపు అంశంలో తన నిరసన తర్వాతే కేంద్రంతో మాట్లాడిన టిడిపి ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిందని ఆ క్రెడిట్ తమదేనని వైసిపి ఓన్ చేసుకుంది. దీనిపై ఒకటి రెండు ప్రెస్ మీట్‌లు పెట్టి జగన్‌ని విమర్శించడం

మినహా పెద్దగా చేసింది ఏమి లేదు. ఇలాంటి అంశాల్లోనే సీనియారిటీ అనేది పనికొస్తుంది. జరిగిన ఇష్యూలోని అన్ని వివరాలను పార్టీకి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచడం సీనియర్ల వల్ల మాత్రమే అయ్యే పని. 'కాంగ్రెస్‌లో సీనియర్ మోస్ట్ లీడర్, తమిళనాడుకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ రూపొందించిందే కామరాజ్ ప్లాన్. దీని ప్రకారం సీనియర్లు ప్రభుత్వ పదవులు నుంచి దిగిపోయి పార్టీకి పరిమితం కావాలి యంగ్ జనరేషన్ మంత్రి పదవిలో ఉండాలి. స్వయంగా తానే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయి 1963లో ఈ ప్లాన్ ప్రకటించారు. నిజానికి ఇది లాల్ బహదూర్ శాస్త్రి, తర్వాత ఇందిరాగాంధీని ప్రధానులు చేయడానికి మొరార్జీ దేశాయ్‌ని దెబ్బ కొట్టడానికి తీసుకొచ్చిన ప్లాన్ అనే విమర్శలు కూడా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీకి తర్వాత కాలంలో ఇది ఎంతో ఉపయోగపడింది. ఈ ప్లాన్ పేరుతో సీనియర్లను పార్టీ పదవుల్లో ఉండిపోయేలా చేసి తనకు కావలసిన యంగ్ టీమ్‌ని ప్రభుత్వ పదవుల్లో నియమించుకున్నారామె. అప్పట్లో సరైన విపక్షం ఉండేది కాదు కాబట్టి కాంగ్రెస్‌కి ఆ ప్లాన్ వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు టిడిపి జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థిని ఎదుర్కొంటుంది. మరి ఇలాంటి సమయంలో సీనియర్లు అందర్నీ పక్కన పెట్టేయడం టిడిపి వేస్తున్న సరైన స్టెప్పో కాదో భవిష్యత్ రాజకీయాలే నిర్ణయిస్తాయి.

# పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ



విజయవాడ, మార్చి 13, (నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం. అటవీ శాఖ బాధ్యతలు ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్నారు. కాశీనాయన కట్టడాలని కూల్చేయొద్దు అంటూ పవన్ కళ్యాణ్ కి ఇప్పటికే చాలా వినతులు అందాయి. కానీ ఆయన నుండి స్పందన రాలేదు. ఇప్పుడు విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంటర్ కావడం తో భక్తులకు ఊరట కలిగింది. కానీ ఇలా జనసేనకు చెందిన మంత్రిత్వ శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో హోంశాఖ బాధ్యతలు టిడిపి సరిగా నిర్వహించడం లేదంటూ హోం మంత్రి అనితను పవన్ కళ్యాణ్ బహిరంగంగానే విమర్శించిన ఘటన ఇంకా ఎవరూ మరువలేదు.తాను గనుక హోంశాఖ తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని కూడా పవన్ కళ్యాణ్ అప్పట్లో ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చారు. కానీ ఇలా వేరే మంత్రిత్వ శాఖ గురించి బహిరంగంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం పై అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఇప్పుడు ఆయనకు సంబంధించిన శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడంపై అది కూడా జనసేన ప్లీనరీకి ఒక్కరోజు ముందు ఈ పరిణామం జరగడంతో ఏపీ రాజకీయాలు కొత్త చర్చ మొదలైంది. కానీ ఇంత ముఖ్యమైన విషయంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు అనేది కాశీనాయన భక్తులకు అర్థం కావడం లేదు.ఉమ్మడి నెల్లూరు జిల్లా బెడుసుపల్లిలో 1895లో పుట్టిన కాశీ రెడ్డి బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతనలో పడ్డారు. దేశంలోని అనేక తీర్థాలు పుణ్యక్షేత్రాలు సందర్శించి కాశి నాయనగా మారారు. ఆయన పేరు మీద రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు వెలసాయి. కడప జిల్లాలోని బద్వేలు సమీపంలో ఉన్న ఆశ్రమం అతి ముఖ్యమైనది. ఇక్కడ నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు తాను బతికి ఉండగానే కాశి నాయన 104 ఏళ్ల వయస్సు లో 1999లో దేహం చాలించారు. ఆయన పేరు మీద అప్పటి ప్రభుత్వం ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేసింది. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయనకు ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఇప్పుడు అటవీ నిబంధనల పేరుతో ఆయన ఆశ్రమాన్ని అన్నదాన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేయడం పై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం లోకేష్ ఎంట్రీ ఇవ్వడంతో ఆ ఆందోళన సద్దుమణిగినా అది పవన్ కళ్యాణ్ కు చెందిన శాఖ కావడంతో జనసేన దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

# తిరుమలలో నెయ్యి కష్టాలు

తిరుమల, మార్చి 13, (న్యూస్ పల్స్)తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కోక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు. ముందస్తు నిల్వ కింద నెయ్యిని నిల్వ చేయటం లేదు. ఇటీవలి ఒక రోజు నెయ్యి సరఫరా ఆలస్యమైంది.

విజయ సారథి


# థైరాయిడ్ సమస్యలను తగ్గించే సూపర్ డ్రింగ్స్ ఇవే!

థైరాయిడ్ గ్రంథి మన శరీరంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది మన జీవక్రియను నియంత్రించడంలో, శక్తిని ఉత్పత్తి చేయడంలో, శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడంలో , అనేక ఇతర ముఖ్యమైన శారీరక ప్రక్రియలలో సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయనప్పుడు, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. హైపోథైరాయిడిజం (థైరాయిడ్ తక్కువ పనితీరు), హైపర్‌థైరాయిడిజం (థైరాయిడ్ ఎక్కువ పనితీరు) వంటి పరిస్థితులు చాలా సాధారణం. చాలా మంది ప్రజలు థైరాయిడ్ సమస్యల కోసం వైద్య చికిత్సను తీసుకుంటున్నప్పటికీ, సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి కూడా ఆసక్తి చూపుతున్నారు. నేచురల్ డ్రింక్స్ అలాంటి సహజసిద్ధమైన మార్గాలలో ఒకటి. కొన్ని రకాల పానీయాలు థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా వాటిలో ఉండే పోషకాలు , యాంటీఆక్సిడెంట్ల కారణంగా. అయితే, నేచురల్ డ్రింక్స్ వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవడం ముఖ్యం. థైరాయిడ్ సమస్యలు తీవ్రంగా ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం



చాలా అవసరం. థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే నేచురల్ డ్రింక్స్ : నీరు శరీరానికి తగినంత నీరు త్రాగడం చాలా ముఖ్యం. డీహైడ్రేషన్ శరీరంలోని అన్ని వ్యవస్థలపై, ముఖ్యంగా థైరాయిడ్ గ్రంథి పనితీరుపై ప్రభావం చూపుతుంది. నీరు శరీర కణాలకు పోషకాలను సరఫరా చేయడానికి , వ్యర్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నీరు త్రాగడం ద్వారా థైరాయిడ్ గ్రంథి యొక్క సాధారణ పనితీరును నిర్వహించడంలో సహాయపడుతుంది. సాధారణంగా రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు త్రాగమని సిఫార్సు చేయబడింది. మీ శరీర అవసరాలకు అనుగుణంగా ఈ పరిమాణం మారవచ్చు. నిమ్మరసం నీరు : నిమ్మరసం నీరు విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది . యాంటీఆక్సిడెంట్లు కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుందని సూచిస్తున్నాయి. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి త్రాగడం థైరాయిడ్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి , శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కూడా సహాయపడుతుంది.' అల్లం టీ అల్లం శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. థైరాయిడ్ గ్రంథిలో శోథం థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. అల్లం టీ తాగడం వల్ల శరీరంలో శోథం తగ్గుతుంది . థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగుపడుతుంది. అల్లంలో జింజెరోల్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది యాంటీఆక్సిడెంట్ , శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లం టీ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, వికారం తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. మీరు ఇంట్లో అల్లం టీని సులభంగా తయారు చేసుకోవచ్చు. కొన్ని అల్లం ముక్కలను నీటిలో వేసి మరిగించి, వడకట్టి త్రాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె, నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. పసుపు పాలు లేదా పసుపు టీ ( పసుపులో కుర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది శక్తివంతమైన శోథ నిరోధక , యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో శోథం , ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో పసుపు సహాయపడుతుంది. ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ పరిస్థితులైన హాషిమోటోస్ థైరాయిడిటిస్ , గ్రేవ్స్ వ్యాధి ఉన్నవారికి పసుపు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పసుపు పాలు లేదా పసుపు టీ తాగడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పసుపు పాలు కోసం, గోరువెచ్చని పాలలో కొద్దిగా పసుపు పొడి , మిరియాల పొడి కలిపి త్రాగాలి. పసుపు టీ కోసం, నీటిలో పసుపు పొడి , మిరియాల పొడి వేసి మరిగించి వడకట్టి త్రాగాలి. గ్రీన్ టీ గ్రీన్ టీ యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం, ముఖ్యంగా కాటెచిన్స్. కాటెచిన్స్ ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో మరియు కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు గ్రీన్ టీ థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. గ్రీన్ టీ జీవక్రియను పెంచడానికి , బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉన్న చాలా మంది వ్యక్తులు బరువు పెరగడంతో ఇబ్బంది పడుతుంటారు. గ్రీన్ టీ తాగడం వల్ల బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజుకు 2-3 కప్పుల గ్రీన్ టీ తాగడం థైరాయిడ కొబ్బరి నీరు కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్ల యొక్క గొప్ప మూలం. ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవ సమతుల్యతను నిర్వహించడానికి మరియు నరాల, కండరాల పనితీరును మెరుగుపరచడానికి అవసరం. థైరాయిడ్ సమస్యలు ఉన్నప్పుడు ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. కొబ్బరి నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, కొబ్బరి నీరు సహజంగా తీపిగా ఉంటుంది. రిఫ్రెష్‌గా ఉంటుంది. ఇది చక్కెర పానీయాలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. వ్యాయామం తర్వాత లేదా వేసవి కాలంలో కొబ్బరి నీరు తాగడం చాలా మంచిది. బీట్‌రూట్ జ్యూస్ బీట్‌రూట్ జ్యూస్ నైట్రేట్లకు గొప్ప మూలం. నైట్రేట్లు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మంచి రక్త ప్రవాహం థైరాయిడ్ గ్రంథికి పోషకాలను , ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి అవసరం. అంతేకాకుండా, బీట్‌రూట్ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్లు కూడా ఉంటాయి, ఇవి థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు ఇంట్లో బీట్‌రూట్ జ్యూస్‌ను సులభంగా తయారు చేసుకోవచ్చు. కొన్ని బీట్‌రూట్‌లను , మీకు కావాలంటే కొన్ని క్యారెట్లు, అల్లం ముక్కలను కలిపి జ్యూస్ చేసి త్రాగాలి. ఒటలవతీబితిబవఎవనిబి క్రాన్బెర్రీ జ్యూస్ క్రాన్బెర్రీ జ్యూస్ యాంటీఆక్సిడెంట్లకు, విటమిన్ సి కి గొప్ప మూలం. ఇది మూత్రనాళ సంక్రమణలను నివారించడానికి , రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాలు క్రాన్బెర్రీ జ్యూస్ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అయితే, చక్కెర కలపని క్రాన్బెర్రీ జ్యూస్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర ఆరోగ్యానికి హానికరం మరియు థైరాయిడ్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. థైరాయిడ్ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ఇతర విషయాలు: నేచురల్ డ్రింక్స్‌తో పాటు, థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి మీరు ఇతర సహజసిద్ధమైన పద్ధతులను కూడా అనుసరించవచ్చు. అయోడిన్, సెలీనియం, జింక్ మరియు విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం థైరాయిడ్ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. సెలీనియం, జింక్ థైరాయిడ్ హార్మోన్ల మార్పిడికి , యాంటీఆక్సిడెంట్ రక్షణకు అవసరం. విటమిన్ డి రోగనిరోధక శక్తిని, థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. యోగా, ధ్యానం, ఇతర విశ్రాంతి పద్ధతుల ద్వారా ఒత్తిడిని నిర్వహించడం చాలా ముఖ్యం. రోజుకు 7-8 గంటలు నిద్రపోవడం థైరాయిడ్ ఆరోగ్యంతో సహా మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరం. నిద్ర శరీర కణాలను పునరుత్పత్తి చేయడానికి, హార్మోన్ల సమతుల్యతను నిర్వహించడానికి సహాయపడుతుంది. రెగ్యులర్ వ్యాయామం జీవక్రియను పెంచడానికి, బరువును నియంత్రించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఇవన్నీ థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నేచురల్ డ్రింక్స్, సహజసిద్ధమైన పద్ధతులు థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి, కానీ అవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. మీకు థైరాయిడ్ సమస్యలు ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మరియు వారి సలహా మేరకు చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నేచురల్ డ్రింక్స్ మరియు పద్ధతులు వైద్య చికిత్సకు సహాయకారిగా మాత్రమే ఉపయోగపడతాయి. థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడానికి అనేక నేచురల్ డ్రింక్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ పానీయాలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి థైరాయిడ్ గ్రంథి యొక్క సాధారణ పనితీరుకు మద్దతు ఇస్తాయి. సమతుల్య ఆహారం, ఒత్తిడి నిర్వహణ, తగినంత నిద్ర మరియు వ్యాయామంతో పాటు ఈ నేచురల్ డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అయితే, థైరాయిడ్ సమస్యలు తీవ్రంగా ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మరియు వారి సలహా మేరకు చికిత్స తీసుకోవడం చాలా అవసరం.


# బరువు పెరిగితే ఎముకలకు డేంజర్... జాగ్రత్త!

ఊబకాయం అనేక సమస్యలకు కారణం అవుతుంది. ఒక్కసారి బరువు పెరిగితే దానివల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ అన్ని ఇన్ని కాదు. బరువు పెరగడం వల్ల శరీరంలో అనేక కొత్త అనారోగ్య సమస్యలు గూడుకట్టుకుంటాయి. బరువుతో ఎముకలకు సమస్య వచ్చి పడుతుంది. బరువుతో పాటు ఎముకల సమస్యలు చాలామంది చిన్న వయసునుండే వెన్నెముక సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అయితే దీనికి ప్రధాన కారణం వారి బరువే అని వైద్యులు చెబుతున్నారు. మన శరీరానికి వెన్నెముక ఊతాన్ని ఇస్తుంది. అధికంగా బరువు పెరిగినప్పుడు ఆ బరువు ప్రభావం ఒత్తిడిగా మారి వెన్నెముకపై పడుతుంది. అప్పుడు అది బలహీనపడుతుంది. దీని కారణంగా నడుము నొప్పి వంటి సమస్యలు వస్తాయి. నడుమునొప్పికి, వెన్నెముకపై ప్రభావానికి కారణం అదే మరీ ముఖ్యంగా ఆడవాళ్ళల్లో ఎముకలకు సంబంధించి ఆస్టియో పోరోసిస్ అనే ఎముకల వ్యాధి వస్తుంది. దీని కారణంగా ఆడవాళ్ళల్లో నడుము నొప్పి సాధారణంగా ఉంటుంది. ఇక మగవారిలో కూడా నడుపు నొప్పికి ముఖ్య కారణం అధిక బరువే. అధిక బరువు కారణంగా డిస్కులు ఒత్తిడికి గురవుతాయి. ఫలితంగా వారికి వెన్ను నొప్పి వస్తుంది వెన్నెముకలోని లోయర్ బ్యాక్ లో అధిక బరువు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఎముకల ధృఢత్వానికి కావాల్సిన పోషకాల లోపం ఎక్కువగా బరువు ఉన్నప్పుడు అక్కడ ధృఢత్వం తగ్గుతుంది. ఎక్కువ దూరం నడవడానికి కూడా ఇబ్బంది పడతారు. ఇక బరువు ఎక్కువగా ఉన్నవారు తక్కువ తినాలని ఆలోచన చేస్తారు. ఆహారాన్ని తక్కువ తీసుకోవడం మాత్రమే కాకుండా, పోషకాలను కూడా తక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల ఎముకల ధృఢత్వానికి అవసరమయ్యే కాల్షియం, విటమిన్ డి, మెగ్నీషియం వంటివి లోపంగా మారుతుంది. ఔవలీబి ాబిజీఎ ఒశ్రీబనీ ఖీవజీట అరుదైన అవకాశం ఇస్తున్న శని... ఏప్రిల్ నుంచి ఈ రాశులకు అఖండ ధనయోగం ఒబేసిటీతో ఎముకలకు డేంజర్ ఇలా.. జాగ్రత్త ఒబేసిటీ కారణంగా శరీరాన్ని ఎక్కువగా కదిలించలేకపోవడం వల్ల ఎముకలు, కీళ్ళ నొప్పులు వస్తాయి. ఎముకలు పెళుసుగా మారడానికి ఇది కూడా ఒక కారణం. ఒబేసిటీ కారణంగా ఎముకలకు సంబంధించి సమస్యలు వస్తాయి. కాబట్టి బరువు తగ్గడానికి ప్రతి రోజు ఒక క్రమ పద్ధతిలో ప్రాక్టీస్ చేయాలి. రోజు వ్యాయామం చేయడంతో పాటు క్యాల్షియం ఎక్కువగా లభించే ఆహారాన్ని తీసుకోవాలి. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.



# అల్యూమినియం ఫాయిల్ ఆరోగ్యానికి హానికరమా? నిపుణులు ఏం చెబుతున్నారు.?

అల్యూమినియం ఫాయిల్.. ప్రతి వంటగదిలో కనిపించే ఒక సాధారణ వస్తువు. ఆహారాన్ని నిల్వ చేయడానికి, వేడి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఎన్నో రకాలుగా మనకు ఇది ఉపయోగపడుతుంది. దీని సౌలభ్యం, తక్కువ ధర కారణంగా ఇది ప్రతి ఇంటిలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. కానీ, దీని వెనుక ఆరోగ్యపరమైన ఆందోళనలు కూడా ఉన్నాయి. అల్యూమినియం ఫాయిల్ వాడకం ఆరోగ్యానికి మంచిదేనా? దీని వల్ల దుష్ప్రభావాలు ఉన్నాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అల్యూమినియం ఫాయిల్ ఉపయోగాలు: అల్యూమినియం ఫాయిల్ అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. వంటగదిలో ఇది ఒక బహుముఖ సాధనంగా ఉపయోగపడుతుంది. అల్యూమినియం ఫాయిల్ ఆహారాన్ని గాలి, తేమ నుండి రక్షిస్తుంది, తద్వారా ఆహారం ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది. మిగిలిపోయిన ఆహారాన్ని ఫాయిల్‌లో చుట్టి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం సాధారణం. ఫాయిల్‌లో చుట్టిన ఆహారాన్ని ఓవెన్‌లో లేదా గ్రిల్‌పై వేడి చేయడం సులభం. ఇది ఆహారం ఎండిపోకుండా వేడి చేయడంలో సహాయపడుతుంది. అల్యూమినియం ఫాయిల్‌ను బేకింగ్ , గ్రిల్లింగ్ వంటి వివిధ వంట పద్ధతుల్లో ఉపయోగిస్తారు. కూరగాయలు, చేపలు, మాంసం వంటి వాటిని ఫాయిల్‌లో చుట్టి వండటం వల్ల అవి తేమగా, రుచిగా ఉంటాయి. ఫాయిల్ ప్యాకెట్ వంటలు చాలా ప్రాచుర్యం పొందాయి. బేకింగ్ ట్రేలు లేదా గ్రిల్స్‌పై అల్యూమినియం ఫాయిల్ వేయడం వలన శుభ్రపరచడం సులభమవుతుంది. ఆహారం నేరుగా పాత్రలకు అంటుకోకుండా ఫాయిల్ అడ్డుకుంటుంది. అల్యూమినియం ఫాయిల్ వేడిని సమానంగా పంపిణీ చేయడంలో సహాయపడుతుంది. ఇది ఆహారం ఒకే విధంగా ఉడకడానికి తోడ్పడుతుంది. ఆరోగ్య సమస్యలు మరియు ఆందోళనలు:




అల్యూమినియం ఫాయిల్ అనేక ఉపయోగాలు ఉన్నప్పటికీ, దీని వాడకం ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని ఆందోళనలను కలిగిస్తుంది. ప్రధానంగా అల్యూమినియం ఆహారంలోకి చేరే అవకాశం గురించి చర్చ జరుగుతుంది. వంట చేసేటప్పుడు లేదా వేడి చేసేటప్పుడు, ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వద్ద, అల్యూమినియం ఫాయిల్ నుండి కొంత అల్యూమినియం ఆహారంలోకి లీచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది ముఖ్యంగా ఆమ్ల , ఉప్పు కలిగిన ఆహారాలలో ఎక్కువగా జరుగుతుంది. టమోటా, నిమ్మకాయ, వెనిగర్ ఆధారిత ఆహారాలు అల్యూమినియం లీచింగ్‌ను పెంచుతాయి. ఖనీలివతీవట ఃఎ మన శరీరం కొంత మొత్తంలో అల్యూమినియంను సహజంగానే కలిగి ఉంటుంది. కానీ, అధిక మోతాదులో అల్యూమినియం తీసుకోవడం ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరమని భావిస్తారు. అధిక అల్యూమినియం తీసుకోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధి, ఎముకల బలహీనత, మరియు ఇతర నరాల సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. అల్యూమినియం నేరుగా ఈ వ్యాధులకు కారణమవుతుందా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. చాలామంది ప్రతిరోజు అల్యూమినియం ఫాయిల్‌ను ఆహార నిల్వ మరియు వంట కోసం ఉపయోగిస్తారు. దీర్ఘకాలం పాటు ఇలా చేయడం వల్ల శరీరంలో అల్యూమినియం స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. అల్యూమినియం లీచింగ్‌ను తగ్గించే మార్గాలు: అల్యూమినియం ఫాయిల్ వాడకం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అల్యూమినియం లీచింగ్‌ను తగ్గించవచ్చు. టమోటా, సిట్రస్ పండ్లు, వెనిగర్, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను అల్యూమినియం ఫాయిల్‌లో చుట్టి వండటం లేదా నిల్వ చేయడం మానుకోండి. ఆహారానికి , అల్యూమినియం ఫాయిల్‌కు మధ్య బేకింగ్ పేపర్ లేదా పార్చ్‌మెంట్ పేపర్‌ను ఒక అవరోధంగా ఉపయోగించండి. ఇది అల్యూమినియం లీచింగ్‌ను గణనీయంగా తగ్గిస్తుంది. బేకింగ్ పేపర్ - అల్యూమినియం ఫాయిల్ వంట సమయాన్ని తగ్గించడం , తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం వలన అల్యూమినియం లీచింగ్ తగ్గుతుంది. ఆహార నిల్వ మరియు వంట కోసం అల్యూమినియం ఫాయిల్‌కు బదులుగా గాజు పాత్రలు, స్టెయిన్‌లెస్ స్టీల్ కంటైనర్లు లేదా సిలికాన్ వస్తువులను ఉపయోగించడం మంచిది. అల్యూమినియం ఫాయిల్‌ను రీసైకిల్ చేయడం పర్యావరణానికి మేలు చేస్తుంది. ఉపయోగించిన ఫాయిల్‌ను సరిగ్గా రీసైకిల్ బిన్‌లో వేయండి. నిపుణులు ఏం చెబుతున్నారంటే? అనేక ఆరోగ్య సంస్థలు , నిపుణులు అల్యూమినియం ఫాయిల్ వాడకంపై మిశ్రమ అభిప్రాయాలను కలిగి ఉన్నారు. కొన్ని అధ్యయనాలు అధిక మోతాదులో అల్యూమినియం తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరిస్తుండగా, మరికొన్ని సాధారణ ఉపయోగంలో అల్యూమినియం లీచింగ్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయని చెబుతున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిశోధనల ప్రకారం, అల్యూమినియం ఫాయిల్‌ను సాధారణంగా, జాగ్రత్తగా ఉపయోగించడం ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం కాదు. అయితే, ముఖ్యంగా ఆమ్ల మరియు ఉప్పు ఆహారాలతో వాడేటప్పుడు జాగ్రత్త వహించడం ముఖ్యం. బేకింగ్ పేపర్ ఉపయోగించడం, ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరింత సురక్షితంగా ఉండవచ్చు. అల్యూమినియం ఫాయిల్ వంటగదిలో చాలా ఉపయోగకరమైన వస్తువు అనడంలో సందేహం లేదు. ఇది ఆహారాన్ని నిల్వ చేయడానికి, వేడి చేయడానికి, వంట చేయడానికి సహాయపడుతుంది. అయితే, దీని వాడకం ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని ఆందోళనలను కూడా కలిగిస్తుంది. ముఖ్యంగా అల్యూమినియం లీచింగ్, అధిక అల్యూమినియం తీసుకోవడం గురించి తెలుసుకోవడం అవసరం. జాగ్రత్తగా ,తెలివిగా అల్యూమినియం ఫాయిల్‌ను ఉపయోగించడం ద్వారా దాని ప్రయోజనాలను పొందవచ్చు . సంభావ్య నష్టాలను తగ్గించుకోవచ్చు. మీ ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్య పరిస్థితులను బట్టి, అల్యూమినియం ఫాయిల్ వాడకంపై మీరు ఒక తెలివైన నిర్ణయం తీసుకోవచ్చు. ఆరోగ్యకరమైన వంట మరియు ఆహార నిల్వ పద్ధతులను అనుసరించడం ఎల్లప్పుడూ ఉత్తమం.

# హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసే ఆహార కలయికలు ఇవే .. ఎంత డేంజరంటే?

మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం, దాని సరైన పనితీరుకు హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ హార్మోన్లు మానసిక స్థితి, శక్తి స్థాయిలు, జీవక్రియ , పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అనేక శారీరక ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, మనం తినే ఆహారాలు మన హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహార కలయికలు హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి, ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారితీసే ఆహార కలయికలు: చక్కెర , శుద్ధి చేసిన పిండి పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి, ఇది ఇన్సులిన్ స్పైక్‌లకు దారితీస్తుంది. దీర్ఘకాలికంగా, ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది, ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. అంతే కాకుండా పాల ఉత్పత్తులలో లాక్టోస్ అనే సహజ చక్కెర ఉంటుంది. చక్కెరతో కలిపినప్పుడు, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను మరింత పెంచుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది మరియు చర్మ సమస్యలను కూడా కలిగిస్తుంది. చక్కెర రెండూ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కెఫిన్ కార్టిసాల్ స్థాయిలను కూడా పెంచుతుంది, ఇది ఒత్తిడి హార్మోన్. ఈ కలయిక హార్మోన్ల అసమతుల్యతకు, ఆందోళనకు దారితీస్తుంది. సోయాలో గోయిట్రోజెన్లు ఉంటాయి, ఇవి అయోడిన్ శోషణను అడ్డుకుంటాయి. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి అవసరం. సోయా , అయోడిన్ కలిపి తీసుకోవడం థైరాయిడ్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది.ప్రాసెస్ చేసిన మాంసంలో సోడియం ఎక్కువగా ఉంటుంది. అధిక సోడియం తీసుకోవడం రక్తపోటును పెంచుతుంది, ఇది హార్మోన్ల



అసమతుల్యతకు దారితీస్తుంది. వేయించిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి, ఇవి ఇన్సులిన్ నిరోధకతకు, హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. మద్యం , చక్కెర రెండూ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మద్యం కాలేయ పనితీరును కూడా దెబ్బతీస్తుంది, ఇది హార్మోన్ల జీవక్రియకు అవసరం. ఈ కలయిక హార్మోన్ల అసమతుల్యతకు, కాలేయ సమస్యలకు దారితీస్తుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోండి. చక్కెర, శుద్ధి చేసిన పిండి పదార్థాలను తగ్గించండి. ఆరోగ్యకరమైన కొవ్వులను ఎంచుకోండి. అవోకాడోలు, గింజలు , విత్తనాలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోండి. ఒత్తిడిని తగ్గించండి. యోగా, ధ్యానం లేదా శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను ప్రయత్నించండి.




# 20 ఏళ్ల తర్వాత సేమ్ సీన్ రీ క్రియేట్



రెండు దశాబ్దాల క్రితం వచ్చిన '7/జీ బృందావన్ కాలనీ' సినిమా ఒరిజినల్ వర్షన్ తమిళ్‌లో ఎంత విజయాన్ని సొంతం చేసుకుందో కానీ తెలుగులో మాత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇరవై ఏళ్లు అవుతున్నా సినిమా ఇప్పటికి టీవీలో వస్తుంటే జనాలు తెగ చూస్తూ ఉంటారు. అప్పటి యువతరం మాత్రమే కాకుండా ఇప్పుడు యూత్ కూడా సినిమాను తెగ ఎంజాయ్ చేస్తుంటారు. ఇటీవల సినిమాను రీ రిలీజ్ చేస్తే స్టార్ హీరోల సినిమాల స్థాయిలో వసూళు దక్కించుకుంది. ఒక డబ్బింగ్ సినిమాకు ఇంత క్రేజ్ దక్కడం మరెప్పుడూ చూసి ఉండరు. తెలుగులో ఈ సినిమా సాధించిన విజయం గురించి ఎంత చెప్పినా తక్కువే అనడంలో సందేహం లేదు. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రూపొంది 2004లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన '7/జీ బృందావన్ కాలనీ' సినిమాలో హీరోగా రవి కృష్ణ నటించగా, హీరోయిన్‌గా సోనియా అగర్వాల్ నటించారు. వారిద్దరి నటన, ఇద్దరి కెమిస్ట్రీ సినిమాకు హైలైట్‌గా నిలిచాయి. ఇక హీరో రవి కృష్ణ తండ్రి పాత్రతో పాటు సుమన్ శెట్టి ఇలా ప్రతి ఒక్క పాత్ర ప్రేక్షకులను అలరించింది. సుమన్ శెట్టి పాత్ర నవ్విస్తే కొన్ని పాత్రలు ఏడిపించాయి. మొత్తంగా ఆ సినిమా ఒక అద్భుతమైన దృశ్య కావ్యం అని అప్పట్లో సినిమాను చూసిన వారు ఇప్పటికీ అంటూ ఉంటారు. అలాంటి సినిమాలోని సన్నివేశాలను ఎన్నో స్టేజ్‌లపై రీ క్రియేట్ చేశారు, ఎన్నో సినిమాల్లోనూ వాడిన విషయం తెల్సిందే లెక్కలు ఇప్పటి వరకు రీ క్రియేట్ చేసిన వీడియోలను చూశాం. కానీ మొదటి సారి ఆ సినిమాలో హీరో హీరోయిన్‌గా నటించిన రవికృష్ణ, సోనియా అగర్వాల్ కలిసి బస్‌స్టాండ్ సీన్‌ను రీ క్రియేట్ చేసి సర్‌ప్రైజ్ చేశారు. జీ తెలుగులో ఒక కార్యక్రమంలో పాల్గొన్న వీరిద్దరు అప్పటి సన్నివేశాన్ని స్టేజ్‌పై రీ క్రియేట్ చేసి అక్కడున్న వారు అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. రవికృష్ణ గుర్తు పట్టనంత మారాడు, కానీ సోనియా అగర్వాల్ మాత్రం అస్సలు మారలేదు. ఆమె లుక్ అలాగే ఉంది. అంతే కాకుండా ఎక్స్ ప్రెషన్స్ ఇద్దరివీ ఏమాత్రం తప్పలేదు. సినిమాలో ఎలా అయితే కనిపించారో అలాగే ఇద్దరూ కనిపించి మెప్పించారు. అందుకే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 7/జీ బృందావన్ కాలనీ విడుదలై 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెల్సిందే. దర్శకుడు సెల్వ రాఘవన్ సినిమా సీక్వెల్‌ను ప్రకటించి ఇప్పటికే షూటింగ్ మొదలు పెట్టాడు. మొదటి పార్ట్‌లో సోనియా పాత్ర చనిపోయినట్లు చూపించారు. కనుక సీక్వెల్‌లో ఆమె కనిపించదు. రవికృష్ణ, అనశ్వర రాజన్ ముఖ్య పాత్రల్లో కనిపించబోతున్నారు. అంతే కాకుండా యంగ్ జంట సైతం ఈ సినిమాలో కనిపించబోతున్నారని సమాచారం అందుతోంది. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఇదే ఏడాదిలో విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారని సమాచారం అందుతోంది. తెలుగులోనూ భారీ ఎత్తున ఈ సినిమా విడుదల చేయాలని అంతా కోరుకుంటున్నారు.

# రూ.2 కోట్ల అందం... ఛాంపియన్స్ ట్రోఫీ అనుష్క లుక్ లెక్కలు

దుబాయిలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. మరోసారి ఛాంపియన్స్ ట్రోఫీ దక్కించుకోవడంతో వన్డే వరల్డ్ కప్ సందర్భంగా పోయిన పరువును నిలబెట్టుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కి టీం ఇండియాకు ఆటగాళ్ల కుటుంబ సభ్యులు స్టేడియంలో సందడి చేశారు. ముఖ్యంగా మ్యాచ్ గెలిచిన తర్వాత క్రికెటర్స్ సంబరాల్లో కుటుంబ సభ్యులు కూడా పాలు పంచుకున్నారు. రోహిత్ శర్మ తన భార్య, పాపతో కలిసి స్టేడియంలో సందడి చేయగా, జడేజా తన ఎమ్మెల్యే భార్య, పాపతో ఫోటోగ్రాఫర్లకు ఫోజ్‌లు ఇచ్చారు. మొత్తంగా ఛాంపియన్స్ ట్రోఫీ విజయోత్సవంలో ఫ్యామిలీ మెంబర్స్ ప్రముఖంగా కనిపించారు. మ్యాచ్ పూర్తి అయి ప్రైజ్ ఇవ్వడానికి ముందు విరాట్ కోహ్లీ, అనుష్క శర్మలు కెమెరా కంట పడ్డారు. ఇద్దరి వీడియోలు చాలానే వైరల్ అయ్యాయి. అనుష్కకి విరాట్ బాటిల్ క్యాప్ తీసి ఇచ్చిన వీడియో బాగా వైరల్ అయింది. అంతే కాకుండా ఆ సమయంలో అనుష్క ధరించిన ఔట్ ఫిట్, ఆమె స్టైల్ గురించి కూడా ప్రముఖంగా చర్చ జరిగింది. అనుష్క ధరించిన డ్రస్, ఇతర అలంకరణ వస్తువులు అన్ని కలిపి దాదాపు రూ.2 కోట్ల విలువ చేస్తాయని సోషల్ మీడియాలో జనాలు మాట్లాడుకుంటున్నారు. అంత ఖరీదైన ఫ్యాషన్ అలంకరణ వస్తువులను కేవలం అక్కడ అనుష్క మాత్రమే ధరించి ఉందంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌కి హాజరు అయిన సమయంలో అనుష్క ధరించిన మాజే బీడెడ్ డెనిమ్ షర్ట్ రూ.28,356 కాగా, వీవ్డ్ డాట్స్ ఉన్న మాజే షార్ట్స్ రూ.26,439లు. అనుష్క ధరించిన దుస్తుల కంటే ఆమె వేసుకున్న అలంకరణ సామాగ్రి ఎక్కువ రేటు ఉన్నాయి. ముఖ్యంగా ఆమె ధరించిన రిఫ్లెక్షన్ డి కార్టియన్ బ్రాస్లెట్ ఖరీదు రూ.1.15 కోట్లు. మరో బ్రాస్‌లెట్ ఖరీదు రూ.15.25 లక్షలు. ఆమె చేతిలో కలిగి ఉన్న హ్యాండ్



బ్యాగ్ ఖరీదు రూ.1.75 లక్షలు. ఇక ఆమె ధరించిన షూ సింపుల్‌గానే కనిపిస్తున్నా వాటి ఖరీదు ఆన్‌లైన్‌లో ఏకంగా రూ.12,800లుగా చూపిస్తుంది. మొత్తంగా అనుష్క శర్మ తన ఫ్యాషన్ లుక్ కోసం, ట్రెండీ లుక్ కోసం దాదాపుగా రూ.2 కోట్లను ఖర్చు చేసింది. అంత ఖరీదైన దుస్తులు, అంతటి ఖరీదైన ఆభరణాలు వేసుకున్న కారణంగా అనుష్క మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం చాలా సింపుల్‌గా చీర కట్టులో వచ్చిన జడేజా భార్య గురించి మాట్లాడుతున్నారు. మొత్తానికి అనుష్క శర్మ ఎప్పుడు ఏం చేసినా చాలా స్పెషల్ అని దీన్ని బట్టి మరోసారి అర్థం అయింది. ఈమధ్య హీరోయిన్‌గా నటించనప్పటికీ అనుష్క బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తే ఏడాదికి కనీసం రూ.10 కోట్ల ఆదాయం వస్తుంది. కనుక ఆమె ఆ స్థాయిలో ఫ్యాషన్‌గా కనిపించేందుకు ఖర్చు చేయడం తప్పు లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహేష్ బాబు - రాజమౌళి కాంబో.. డిప్యూటీ సీఎం ఏమన్నారంటే..

టాలీవుడ్ సినీ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబీ29పై రోజుకో ఆసక్తికరమైన అప్‌డేట్ వస్తూనే ఉంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ భారీ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతుండటంతో సినిమాపై అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ దశలోనే సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం రాజమౌళి అంతర్జాతీయ టెక్నీషియన్లతో కలిసి పని చేస్తున్నారని సమాచారం. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్స్ ప్రకారం, ఈ సినిమాలో బాలీవుడ్, మాలీవుడ్ నుంచి కూడా భారీ స్థాయి తారాగణం కనిపించబోతోంది. మహేష్ బాబు ప్రధాన పాత్ర పోషిస్తుండగా, మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటించనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమాలో మరో హాలీవుడ్ స్థాయి స్టార్ కూడా భాగమయ్యే అవకాశం ఉందని బలమైన సమాచారం ఉంది. అందుకే, తాజాగా వచ్చిన ఓ అప్‌డేట్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, ఇటీవల ఓ లొకేషన్ నుంచి వచ్చిన లీక్ వీడియో మాత్రం ఊహించని పరిస్థితులను కలిగించింది. ఒడిశాలో జరుగుతున్న షూటింగ్ సమయంలో మహేష్ బాబు యాక్షన్ సీన్ షూట్ జరుగుతుండగా, ఓ వీడియో లీకై సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో, రాజమౌళి టీమ్ అప్రమత్తమై భద్రతను మరింత కఠినతరం చేసిందని సమాచారం. రాజమౌళి సినిమాలపై అంత భారీ క్రేజ్ ఉండటంతో, చిన్న చిన్న లీక్‌లు కూడా సినిమాకు ప్రాధాన్యత పెంచుతాయి. కానీ, టీజర్ లేదా ఫస్ట్ లుక్ విడుదలకు ముందే సినిమాకు సంబంధించి ఏదైనా బయటకు రావడం చిత్రబృందాన్ని కాస్త అసహనానికి గురి చేసినట్లే. ఇక ఒడిశా డిప్యూటీ సీఎం చేసిన ఓ ప్రకటన ప్రకారం, బాలీవుడ్ గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కూడా ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇది నిజమే అయితే, ఎస్ఎస్ఎంబీ29 సరిగ్గా హాలీవుడ్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తుందనేది స్పష్టమవుతోంది. ఈ చిత్రానికి



సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం, ఒడిశాలోని కోరాపుట్ ప్రాంతంలో ప్రధానంగా షూటింగ్ జరుపుకోవడమే. ఇప్పటి వరకు చాలా పాన్ ఇండియా సినిమాలు ఉత్తర భారతదేశం, కేరళ, ఇతర అందమైన లొకేషన్లలో షూట్ చేసినా, ఒడిశా అంత పెద్ద ప్రాజెక్ట్‌కు వేదిక కావడం ఇదే తొలిసారి. ఇటీవలి కాలంలో, పుష్ప 2 కూడా మల్కాన్‌గిరిలో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేసింది. ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ29 కోరాపుట్‌లో షూట్ అవ్వడంతో, ఒడిశా ప్రదేశాలను ఫిల్మ్ షూటింగ్ హబ్‌గా మార్చే దిశగా ఈ సినిమాలు పనిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఒడిశా డిప్యూటీ సీఎం పార్వతి పరిడా, మహేష్ బాబు - రాజమౌళి టీమ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. "ఇటీవల మల్కాన్‌గిరిలో పుష్ప 2 షూటింగ్ జరిగింది. ఇప్పుడు కూడా ఒడిశా అందాలను ప్రపంచానికి చూపించబోతోంది.



# బెల్లంకొండ మల్టీస్టారర్ డేట్ మారిందా?

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా విజయ్ కనకమేడల దర్శకత్వంలో రూపొందిన 'భైరవం' సినిమా విడుదలకు సిద్ధం అవుతోంది. బెల్లంకొండతో పాటు ఈ సినిమాలో మంచు మనోజ్, నారా రోహిత్ ముఖ్య పాత్రల్లో నటించిన కారణంగా అంచనాలు భారీగా పెరిగాయి. ఇది ఒక మల్టీస్టారర్ మూవీగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఏకంగా ముగ్గురు హీరోలు ఈ సినిమాలో ఉండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అందుకే ఏమాత్రం అంచనాలకు తగ్గకుండా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా దర్శకుడు విజయ్ ప్లాన్ చేస్తున్నాడు. తన గత చిత్రాల మాదిరిగానే ఈ సినిమాలోనూ విభిన్నమైన స్టోరీ పాయింట్‌ను టచ్ చేసినట్లు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు 'భైరవం' సినిమాను ఏప్రిల్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. ఏప్రిల్ 4న సినిమా విడుదల దాదాపు కన్ఫర్మ్ అని అంతా అనుకుంటున్నారు. ఇలాంటి సమయంలో సినిమాను మరింత క్వాలిటీతో, ఎక్కువ శాతం మంది ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను వాయిదా వేయాలని నిర్ణయించారట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం భైరవం సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేయాలని నిర్ణయించారు. ఆ సమయంలో అనుష్క నటించిన 'ఘాటీ' సినిమా విడుదల కాబోతుంది. అనుష్క ఘాటీ సినిమాను ఏప్రిల్ 18న విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. ఘాటీ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఆలస్యం కావడంతో విడుదల వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. దాంతో ఆ తేదీని భైరవం సినిమాకి వినియోగించాలని మేకర్స్ భావిస్తున్నారట. అందుకే భైరవం సినిమాను ఏప్రిల్ 4 నుంచి ఏప్రిల్ 18కి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన అతి త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే మేకర్స్ సినిమా పబ్లిసిటీ కార్యక్రమాలు మొదలు పెట్టారు. త్వరలోనే సినిమా నుంచి పాటను విడుదల చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. రెండు వారాల ఆలస్యంగా సినిమా విడుదల కాబోతున్న కారణంగా ప్రమోషన్‌కి మరింత సమయం లభిస్తుంది. కనుక ఎక్కువ పబ్లిసిటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మంచు మనోజ్ చాలా కాలం తర్వాత నటిస్తున్న సినిమా కావడంతో పాటు నారా రోహిత్ సైతం ఈ సినిమాలో నటించడం వల్ల అంచనాలు పెరిగాయి.



## వికలాంగ ఉపాధ్యాయులకు బదిలీలలో మినహాయింపు ఇవ్వండి

### ప్రభుత్వాన్ని కోరిన బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వెంకటేశ్వర రావు



శ్రీకాకుళం(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం “ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ బదిలీల నియంత్రణ చట్టం – 2025” ముసాయిదాను పాఠశాల విద్యాశాఖ రూపొందించిందని, కానీ దీనిలో వికలాంగ ఉపాధ్యాయులకు బదిలీలలో ఎటువంటి మినహాయింపు ఇవ్వలేదని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యుడు, దివ్యాంగుల ప్రతినిధి చల్లా వెంకటేశ్వర రావు తెలిపారు. గతంలో 75 శాతం పైబడిన వైకల్యం కలిగిన వారికి, బదిలీలలో మినహాయింపు ఇచ్చారని, కానీ ప్రస్తుత ముసాయిదా చట్టంలో 80 శాతం పైబడిన వైకల్యం కల వారికి, ప్రిఫరెన్షియల్ కేటగిరీ లో చేర్చారు కాని, బదిలీలలో మినహాయింపు ఇవ్వలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగుల అసోషియేషన్ వారి అభ్యర్ధన మేరకు, బదిలీలలో దివ్యాంగ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, వినతిపత్రం అందజేస్తున్నట్లుగా చల్లా వెంకటేశ్వర రావు తెలిపారు.

## సరళమైన తెలుగులో రామాయణం రచించిన గొప్ప కవియత్రి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుక




కడప(విజయ సారథి): సరళమైన తెలుగు భాషలో రామాయణం రచించి సమాజానికి అందించిన గొప్ప కవియత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన శ్రీ మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాహితీవేత్త నరాల రామారెడ్డి, మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు డా. విద్వాన్ గానుగపెంట హనుమంత రావు హాజరుకాగా జిల్లా పోలీస్ అధికారి అశోక్ కుమార్, డిఆర్ ఓ విశ్వేశ్వరనాయుడు ,ఇరత జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... రామాయణ మహా గ్రంథాన్ని పలువురు వివిధ భాషలలో రచించారని.. అయితే వాల్మీకీ లాంటి మహనీయులు రచించిన రామాయణ గ్రంథాలను ఆధారం చేసుకుని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే తెలుగు బాషలో మొల్ల రామాయణాన్ని సరళంగా రాయడం గర్వించదగ్గ విషయమన్నారు. వైయస్సార్ జిల్లా బద్వేలు వద్ద గల గోపవరం గ్రామానికి చెందిన మొల్ల రామాయణాన్ని అతి తక్కువ పద్య గద్యాలతో అత్యంత సులువమైన శైలిలో తనదైన ముద్రతో రచించి నాటి పండిత పామరుల ప్రశంసలు పొందారన్నారు. మానవీయ విలువలకు ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు వివక్షతకు వ్యతిరేకంగా తన రచనలు చేశారని కొనియాడారు.తొలి తెలుగు రచయిత్రిగా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని మొల్ల పదులపరుచుకున్నారని అన్నారు. మొల్ల జయంతి ఉత్సవాల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథులతో కలిసి మొల్లమాంబ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు,బీసీ వెల్ఫేర్ అధికారి భరత్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి, జడ్పీ సీఈఓ ఓబులమ్మ,సిపిఓ హాజరతయ్య, మొల్ల సాహితీ పీఠం సభ్యులు, బీసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కాదు...సూర్యబాబు

### రఘురామ వ్యాఖ్యలతో నవ్వులు

అమరావతి,మార్చి13: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో విద్యుత్ రంగంపై లఘు చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. సూర్యశక్తిని ఒడిసిపడుతున్నందుకు సీఎం చంద్రబాబు పేరు ఇక సూర్యబాబుగా మారుతుందేమో అని రఘురామ వ్యాఖ్యానించారు. సోలార్ పవర్‌పై కేంద్రం ప్రతిపాదించిన ఇంటింటికీ సోలార్ పవర్ తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సిఎం చంద్రబాబు చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట



.మంత్రాలయం(విజయ సారధి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలంలో ప్రతి రైతుకు పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేసి కృషి చేస్తానని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి అన్నారు.బుధవారం కోసిగి సమీపంలో పులికనుమ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పైప్ లైన్ నుంచి 6.6 కోట్ల నిధులతో సుమారు 1500 ఎకరాల పొలాలకు సాగునీరు అందించే పైప్ లైన్ పనులను కోసిగి రైతులు టిడిపి నాయకులతో కలిసి మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పరిశీలించారు.టిడిపి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్య,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మంత్రాలయం నియోజకవర్గనికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వలసలకు పుట్టినిల్లు అయిన కోసిగి మండలంలో వలసలను నివారించేందుకు కృషి చేస్తానన్నారు.అందులో భాగంగానే కోసిగి, పెద్దకడబూరు మధ్యలో ఉన్న పులికేనుమ ప్రాజెక్టు పైప్ లైన్ నుండి సుమారు 1500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పి.వి.సి పైప్ లైన్,కంక్రీట్ పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. కోసిగి మండలంలో ప్రతి రైతుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పులికనుమ ప్రాజెక్టు ఏఈ ప్రేమ్ కుమార్ కోసిగిమండల నాయకులు పల్లెపాడు రామిరెడ్డి వక్రని వెంకటేష్ , జ్ఞానేష్ , చింతలగేని నర్సిరెడ్డి ,నడిగినేని అయ్యన్న , నాడిగినేని తాయన్న .బీజేపీ రాముడు మరియు రైతులు,టిడిపి నాయకుల కార్యకర్తలతో కలిసి ఆదోని రోడ్డులో ఉన్న పీకలబెట్ట వరకు పొలాలో జరుగుతున్న పైప్లైన్ పనులను పరిశీలించారు.అనంతరం పైప్ లైన్ మ్యాప్ మ్యాపును పరిశీలించారు.

## రాయలసీమ యూనివర్సిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని విద్యార్ధి సంఘాల డిమాండ్




కర్నూలు(విజయ సారథి):రాయలసీమ యూనివర్శిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్శిటీ ముఖద్వారం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కన్వినర్ మధుక్రిష్ణ లు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వర్శిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబందించి వొచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్,కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబందించి విజిలెన్స్, సి ఐ డి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పెండింగ్ కేసులపై విచారణ చేపట్టి వర్సిటీ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని అన్నారు.పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీ లో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంజి, లోకునాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి అతుకూరి మొల్లమాంబ జయంతి మహోత్సవం

### అతుకూరి మొల్లమాంబ రాయలసీమలో పుట్టడం.. తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.







అనంతపురం(విజయ సారథి):జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో గురువారం అతుకూరి మొల్లమాంబ జయంతి మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కుమ్మరి శాలివాహన వర్గాల నాయకులు, పెద్ద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అతుకూరి మొల్లమాంబ చిత్రపటానికి పూలువేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ.. అతుకూరి మొల్లమాంబ గారు రాయలసీమలో పుట్టడం తెలుగు భాష కోసం కృషి చేయడం మనందరికీ గర్వకారణం అని, మన జిల్లా అధికారులకు తెలుగులో లేఖలను పంపాలని, మాట్లాడాలని, పేద ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలుగును ఉపయోగించాలని తరచుగా చెప్పడం జరుగుతున్నదన్నారు. అలాగే ఈ రాష్ట్రానికి ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ దాదాపు ఐదు సంవత్సరాలు పూర్తయిందని, నేను అర్థం చేసుకున్నది తెలుగు మాట్లాడగలగాలి మరియు తెలుగులో మాట్లాడేది అర్థం చేసుకునే విధంగా నేను తెలుగు భాషను నేర్చుకోవడం జరిగిందని, ఈ మూడు పనులు నేను చేయగలిగానని, అదేవిధంగా జిల్లా యంత్రాంగానికి తెలుగులోనే మాట్లాడడం తెలుగులోనే సమావేశాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో నేను పర్యటించేటప్పుడు నా వద్దకు చాలా అర్జీలు వస్తాయని, వాటిలో తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ఉన్నటువంటి అర్జీలలో మొదటిగా నేను తెలుగులో రాసిన అర్జీలను ప్రాధాన్యత ఇస్తూ తెలుగులో వచ్చిన అర్జీలను మొదటగా ఎండార్స్మెంట్ చేయడం జరుగుతుందని, ముఖ్యంగా దీని ఉద్దేశం ఏమంటే తెలుగులో రాసిన ప్రజలకు సేవ చేయాల్సిన అవసరం ఉందని భావిస్తానన్నారు. తర్వాత టైప్ చేసుకొని వచ్చిన వారికి, ఆ తర్వాత ఇంగ్లీషులో రాసిన వారికి ఇలా ఎండార్స్మెంట్ చేయడం జరుగుతున్నదని, ఇలా ఏడు సంవత్సరాలుగా పాటిస్తూ ఉన్నామని, ఇలా అతుకూరి మొల్లమాంబ ఆలోచనలని తూచా తప్పకుండా పాటిస్తున్నామని, అలాగే అమలు పరుస్తామన్నారు. పూర్వం కాలంలో పెద్దలు, గొప్పవాళ్లు చదువుకున్న వాళ్ళు, మేధావులు ఎక్కువగా సంస్కృతం భాష మాట్లాడేవాళ్లని, సామాన్యులు మాత్రం తెలుగు మాట్లాడేవారని ఇలాంటి గొప్పరచయిత్రి అతుకూరి మొల్లమాంబ గారు మన రాష్ట్రంలో పుట్టి మన రాష్ట్రంలో చేసిన సేవలకు ఈరోజు తెలుగు భాష ను చూడగలుగుతున్నామని, అలాగే అతుకూరి మొల్లమాంబ వారి జయంతిని జరుపుకోవడం, ఇతిహాసాల గురించి తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అలాగే ఈ సందర్భంగా వచ్చినటువంటి సంఘ నాయకులు, కుల పెద్దలు కొన్ని సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, బీసీ లోన్స్ ద్వారా బడ్జెట్ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన వాటిని పనులు ప్రారంభించిన తరువాత ఇంకనూ కావలసిన బడ్జెట్ ను ప్రభుత్వానికి నివేదికలు పంపి వచ్చే విధంగా చూస్తామని, అలాగే పీఎం విశ్వకర్మలో గురు శిష్య పద్ధతిలో కులవృత్తులను పెంపొందించుటకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, నైపుణ్య శిక్షణ పొందిన తర్వాత పరికరాలను ఇవ్వడం జరుగుతుందని, దాని తర్వాత ఇవ్వడం బ్యాంకు లోన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కుల పెద్దలు, సంఘ నాయకులు అందరికీ తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకానికి పంచాయతీ స్థాయిలో పేరు నమోదు చేసుకున్న తర్వాత మా వద్దకు వస్తుందని, దానిని అప్రూవల్ చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఎక్కువ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ చేపట్టడం జరుగుతుందని, ఇంకా అవసరమైతే మరిన్ని శిక్షణ ప్రదేశాలను పెంచడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లకు టార్గెట్లు ఇవ్వడం జరిగిందని, వాటి పూర్తి చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో అతుకూరి మొల్లమాంబ గారి విగ్రహం ఏర్పాటు చేయుటకు మున్సిపాలిటీ లేదా పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి జనరల్ బాడీ నిర్ణయం ద్వారా ఏర్పాటు చేసుకోవచ్చని, అలాగే అలాంటి సందర్భాల్లో ఏదైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురావచ్చని, దాని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.శ్రీ శ్రీ అతుకూరి మొల్లమాంబ గారు రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా గోపవరం మండలం, గోపవరం గ్రామం జన్మించి వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో కేవలం ఐదు రోజులలో రాసి ప్రతి ఒక్కరికి రామాయణాన్ని తెలుగులో అర్థమయ్యే విధంగా రచించారన్నారు. అటువంటి వారిని భవిష్యత్తు తరాల పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. మహిళలు ఈ సమాజంలో ముందుకు రావడానికి ఎంతో కృషి చేస్తే గాని వారి అభివృద్ధి సాధించలేరని తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కుమ్మర శాలివాహన వర్గాల ప్రజలు వారి కులవృత్తులలో చాలా ఇబ్బందులు వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆ దిశగా ప్రయత్నం చేసి వారికి ఎక్కువ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలను చేసిన విద్యార్థినీలకు జిల్లా కలెక్టర్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, డిఆర్ఓ ఏ. మలోల, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, కుమ్మర శాలివాహన స్టేట్ ప్రెసిడెంట్ ఓబుళపతి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, మరియు సంఘ నాయకులు ఓబులేసు, పోతులయ్య వెంకటరమణ, వి. రమణ, భానుకోట రామాంజనేయులు, గోపాల్, తదితర వెనుకబడిన తరగతుల సహకార సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అధికారుల కొరడా

### వాణిజ్య దుకాణాల ఎదుట నిరసనల హోరు

### వినూత్నంగా బకాయిదారులకు పువ్వులతో విజ్ఞాపన

కర్నూలు(విజయ సారథి):నగరంలో వాణిజ్య దుకాణదారులు నగరపాలక సంస్థ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని, ప్రభుత్వ ప్రయోజనాలను సగర్వంగా పొందాలని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి పాత బస్టాండ్‌లో మొండి బకాయిదారులపై కొరడా ఝుళిపించారు. వినూత్నంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరణ చేసుకుని దుకాణదారులకు పువ్వులు ఇచ్చి, నగరపాలక చట్టాలకు సహకరించాలని విజ్ఞాపన చేశారు. దీర్ఘకాలంగా మొండిబకాయిలు ఉన్న దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సహకరించని దుకాణాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు మాట్లాడుతూ.. పన్నులతోనే ప్రగతి సాధ్యమవుతుందని, వ్యాపారులు ప్రతి ఏడాది తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌ను బాధ్యతయుతంగా పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నడపడం చట్టవిరుద్ధమని, దీనివల్ల జరిమానాలు, వ్యాపారాన్ని మూసివేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు తక్షణమే తమ మొండి బకాయిలను చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారులు లోకేష్, జిలాని, కార్యదర్శులు, పాల్గొన్నారు.




PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com